జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ మంగళవారం 24 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 60 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు



- పైప్ గ్యాస్ పై ప్రజల్లో అవగాహనకు కృషి
- అకాల వర్షాలతో పంటనష్టం అంచనాలను ఈనెల 31లోగా పంపాలి
- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**అమరావతి**

మధ్యప్రాశ్చ్యంలో యుద్ధవాతావరణ నేపథ్యంలో గ్యాస్ లభ్యతలో అసమానతలు పెరిగాయని అయితే వంట గ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్ధసారథి స్పష్టం చేశారు. ఉండవల్లి సిఎం క్యాంప్ - మిగతా3లో



# డీఎంకేదే అధికారం

- తమిళనాడులో డీఎంకే కూటమికి 180 సీట్లు
- అన్నాడీఎంకే అలయెన్స్ 54 స్థానాలకే పరిమితం: లేటెస్ట్ సర్వే
- త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- ముమ్మరంగా డీఎంకే, అన్నాడీఎంకే కూటములు, టీవీకే ప్రచారం
- ఈ క్రమంలో విపక్ష అన్నాడీఎంకే కూటమికి షాక్ ఇచ్చిన 'అగ్ని న్యూస్ సర్వీస్' సర్వే

## స్టీల్ పరిశ్రమ ద్వారా లక్ష మంది
# యువతకు ఉద్యోగాలు



- 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ
- అర్సెలార్ మిట్టల్-- నిప్పన్ స్టీల్ పరిశ్రమకు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు
- రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి

**అనకాపల్లి**

అర్సెలార్ మిట్టల్-- నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అనకాపల్లి సమీపంలో రాజయ్య పేటలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సోమవారం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 20 నెలల్లోనే స్పీడ్ - మిగతా3లో



## ప్రపంచంలో ఎక్కడ సమస్య వచ్చినా భారత్‌పై ప్రభావం

- భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి
- యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది
- లోక్‌సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ
- దేశీయ ఉత్పత్తిని కూడా పెంచుతున్నామని స్పష్టం



## 'ఈ ఏడాది అమెరికాలో జరగబోయే జీ20 సమ్మిట్ వల్ల నో యూజ్'

- పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించేందుకు 'విశ్వగురు' మోదీ ఎందుకు ప్రయత్నించట్లేదు?
- మిడిల్ ఈస్ట్‌లో అంతకంతకూ ముదురుతున్న యుద్ధం
- అక్కడి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రధాని మోదీ దౌత్యపరమైన చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్, నెతన్యాహులను వ్యతిరేకించడం మోదీకి ఇష్టం లేదని ఎద్దేవా

# నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్



- నెల్లూరు తీరంలోకి తమిళనాడు, పుదుచ్చేరి బోట్లు
- నెల్లూరు జిల్లాలోని సముద్ర తీరంలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు
- 12 నాటికల్ మైల్స్ వరకు ఇతర రాష్ట్రాల బోట్లు ప్రవేశించకుండా ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి సముద్ర పర్యవేక్షణ బలోపేతానికి నిర్ణయం

**అమరావతి**

నెల్లూరు జిల్లాలోని సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడు, కారైకల్, పుదుచ్చేరి ప్రాంతాలకు చెందిన అదునాతన బోట్లు వచ్చి మత్స్య సంపదను కొల్లగొట్టుకుని పోతున్నాయి. కొన్నేళ్లుగా ఆంధ్ర రాష్ట్రంలోని తీర ప్రాంత మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. చెన్నై తీరం సరిహద్దులో తరచూ గొడవలు అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరుపుతున్నా సమస్య పరిష్కారం కాలేదు. 5 నెలలు కిందట 4 మర బోట్లను నెల్లూరు జిల్లా మత్స్యకారులు పట్టుకుని బందించారు. 2 రోజులు కిందట గుట్టు చప్పుడు కాకుండా తమిళనాడు మత్స్యకారులు తీసుకుని పోయారు. ఈ సమస్య తీరంలో తీవ్ర వివాదంగా మారింది. నెల్లూరు జిల్లా తీరంలో నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక - మిగతా3లో



## దేశంలోనే అతిపెద్ద
# స్టీల్ ప్లాంట్

**పరిశ్రమ శంకుస్థాపనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**అనకాపల్లి**

అనకాపల్లి సమీపంలో ఏర్పాటవుతున్న స్టీల్ ప్లాంట్ అతిపెద్దదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆర్సెలార్ మిట్టల్--నిప్పన్ స్టీల్ శంకుస్థాపన అనంతరం ప్రసంగించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్రలో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయటం సంతోషదాయకం. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో 17.8 మిలియన్ టన్నుల ఉక్కు పరిశ్రమ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నారు. పర్యావరణ హితమైన అత్యాధునిక స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నందుకు లక్ష్మీనివాస్ మిట్టల్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. పర్యావరణ శాఖ మంత్రిగా ఈ ప్రాజెక్టు అత్యంత తక్కువ ఉద్గారాలతో నిర్మిస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఏపీని విశ్వసించి భారీ పెట్టుబడి పెడుతున్నందుకు ప్రత్యేకించి పారిశ్రామిక వేత్త లక్ష్మీనివాస్ మిట్టల్‌కు ధన్యవాదాలు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే దార్శనికమైన వ్యక్తి ఉండాలని ఎన్నికల - మిగతా3లో



## ఇరాన్‌కు కశ్మీరీలు భారీ సాయం

- నగదు, బంగారం, నిత్యావసరాలు విరాళం
- కృతజ్ఞతలు తెలిపిన ఎంబసీ
- యుద్ధంతో ప్రభావితమైన ఇరాన్ ప్రజలకు కశ్మీర్ ప్రజలు సాయం
- నగదు, బంగారు, వెండి వస్తువులను సేకరించి పంపించిన ప్రజలు
- పోస్ట్ చేసిన ఇరాన్ ఎంబసీ

# వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు అంశాలపై దిశానిర్దేశం చేసిన వివరాలను మంత్రి పార్థసారథి ఏపీ సచివాలయం ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భాంగా మంత్రి మాట్లాడుతూ గ్యాస్ కొరతను అధిగమించడానికి ప్రత్యామ్నాయ మార్గాలైన ఇండక్షన్ స్టవ్ లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేంశం చేశారన్నారు. ఇండక్షన్ స్టవ్ లను వాడేలా చేయడం,కంపెనీలు వాటి ఉత్పత్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. పైప్ లైన్ గ్యాస్ సరఫరా విధానాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైప్ లైన్ గ్యాస్ కోసం పైప్ లైన్ల ఏర్పాటుకు నిబంధనల పాటిస్తూ 24 గంటల్లో అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎందుకంటే పైప్ లైన్ గ్యాస్ సరఫరాకు తక్కువ వ్యయం అవుతుందని,కాలుష్యం కూడా తగ్గుతుందని, సిలిండర్ గ్యాస్ తో పోల్చితే ధర కూడా తక్కువ ఉంటుందని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వంట గ్యాస్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా




ఇచ్చారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు ముందుగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టూల్స్ ద్వారా 57 రకాల అప్డేట్స్ ఇచ్చామని దీంతో రైతులు తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు పాటించడంతో నష్టం తీవ్రత తగ్గిపోయిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఉదాహరణకు మిర్చి కళ్లాల్లో ఆరబెట్టిన రైతాంగం మెసేజ్ అలెర్ట్ ల ద్వారా జాగ్రత్తపడి టార్పాలిన్ పట్టాలు కప్పి మిర్చి తడిచిపోకుండా కాపాడుకోగలిగారన్నారు. అలాగే హార్వేస్ట్ కూడా వేగంగా చేసి గోదాములకు సరుకును తరలించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. అకాల వర్షాల పంటనష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి ఆవివరాలను ఈనెల 27 నుండి 29 వరకూ రైతు సేవా కేంద్రాల్లో డిస్పే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈనెల 31 నాటికి పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలక్టర్లను సియం ఆదేశించినట్టు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక సమాచారం మేరకు 13 వేల మంది వ్యవసాయ రైతులు,1800 మంది ఉద్యానవన రైతులు అకాల వర్షాలతో నష్ట పోయారని తెలుస్తోందని,9981 హెక్టార్లలో వ్యవసాయ,1381 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం జరిగిందన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి పార్ధసారధి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లకోసం 10 లక్షల వరకు దరఖాస్తులు అందాయని వాటిలో 6.5లక్షల నుండి 7 లక్షల వరకు ధరఖాస్తులు అర్హత కల్గినవిగా అధికారులు గుర్తించారని మంత్రి పార్థసారథి తెలిపారు. పీఎంఎవై 2.0 పథకంలో భాగంగా ఇళ్లు లేని వారికి ఇళ్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పార్థసారథి తెలిపారు.

# నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

-మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టింది. ఇతర రాష్ట్రాల మెకనైజ్డ్ హెవీ ఫిషింగ్ బోట్లు ఆంధ్రప్రదేశ్ తీర జలాల్లో అక్రమంగా ప్రవేశించడం, వాటి వల్ల స్థానిక మత్స్యకారులకు కలుగుతున్న నష్టం, అలాగే శాంతి భద్రత సమస్యలపై ఉన్నత స్థాయి అధికారులు చర్చించారు. మత్స్యకారుల సంక్షేమం, మత్స్య సంపద సంరక్షణ అంశాలపై ఫిషరీస్ శాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ఎస్పీ అజిత వేజండ్ల తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు.

శాంతి భద్రతలు సమస్య రాకుండా జిల్లా పోలీస్ శాఖ నుంచి ఎస్పీ అజిత వేజెండ్ల, అడిషనల్ ఎస్పీ సౌజన్య, ఎస్డీపీవో ఘట్టమనేని శ్రీనివాసరావు, డీఎస్పీ అన్నెం శ్రీనివాసరావు పర్యవేక్షణ చేస్తున్నారు. సముద్ర తీర ప్రాంతంలోని 12 నాటికల్ మైల్స్ (సుమారు 22 కి.మీ) పరిధిలోకి ఇతర రాష్ట్రాల బోట్లు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం సముద్ర ప్రాంతాల్లో జియో-మార్కింగ్ చేపట్టడం, గుర్తింపు కోసం బోయ్స్ ఏర్పాటు చేయడం, అక్రమంగా ప్రవేశించే బోట్లను గుర్తించి తక్షణమే నిరోధించడం, అవసరమైతే జప్తు చేయడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.

నైట్ విజన్ డ్రోన్ల సహాయంతో అక్రమ కార్యకలాపాలను గుర్తించడం, రాష్ట్ర సముద్ర తీర సరిహద్దుల్లోనే అక్రమంగా ప్రవేశించే హెవీ ఫిషింగ్ బోట్లను అడ్డుకుంటామని అధికారులు తెలిపారు. మెరైన్ పోలీస్, రెవెన్యూ, ఫిషరీస్, ఫారెస్ట్ శాఖలు, స్థానిక పోలీస్ శాఖ, మత్స్యకారుల సముదాయంతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి సముద్ర



పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

సముద్రంలో ట్రయల్ రన్: అంతే కాకుండా ఈమేరకు మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో సముద్రంలో ఆదివారం ట్రయల్ రన్ నిర్వహించారు. తమిళనాడుకు చెందిన ఓ బోటును కూడా అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో మత్స్య శాఖ జేడీ కె. శాంతి, కావలి డీఎస్పీ శ్రీధర్, మెరైన్ డీఎస్పీ బాలరెడ్డి, సీఐలు పాపారావు, రాజేశ్వరరావు, శేషయ్య, బోగోలు ఇన్‌ఛార్జి తహసీల్దారు లక్ష్మీనారాయణ, బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**మాయంపై పోలీసులు కేసు నమోదు:**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో 4 బోట్లు మాయమైన ఘటనపై ఆదివారం బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ కేసు నమోదు చేశారు. కోవూరు ఫిషరీస్ ఎఫ్‌డీవో సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. బోట్ల యజమానులు, తస్కరణకు సహకరించిన వారిపైనా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# చంద్రబాబును బుక్ చేసిన చిరంజీవి

**విజయవాడ** : తెలంగాణలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో మెగాస్టార్ చిరంజీవిచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన నోటి నుంచి వచ్చిన కొన్ని మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయి. అనవసరంగా ఆయన ఆ వ్యాఖ్యలు చేశారా? అని అనిపించేలా ఉన్నాయి. ఆయనకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఇచ్చారు. అయితే చిరంజీవి నందమూరి తారక రామారావు గురించి ఒక్క ప్రస్తావన కూడా చేయలేదు. ఆయన పేరుతో అవార్డు తీసుకున్నందుకు ఒకటి రెండు మాటలు అయినా చెప్పి ఉండాల్సింది. కానీ ఎందుకో చిరంజీవి ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురాలేదు. సహజంగానే ఏదైనా అవార్డులు ఎవరి పేరు మీద అయినా తీసుకుంటే వారి గురించి ప్రస్తావించడం అనేది ముఖ్యం. కానీ ఎందుకో చిరంజీవి ఆ విషయంలో పొరపాటు చేసినట్టు కనిపించారు. అయితే వెంటనే దానిని సరిదిద్దుకున్నారు. ఎన్టీఆర్ అవార్డు తీసుకోవడం పై ట్వీట్ చేశారు. ఆయన పేరుతో అవార్డు తీసుకోవడం పై ఆనందం వ్యక్తం చేశారు. అయితే అదే వేదికపై పక్క రాష్ట్రం అని ఏపీని ఉద్దేశించి చిరంజీవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆంధ్రప్రదేశ్ను పక్క రాష్ట్రం తో పోల్చడం ఏమిటని విమర్శలు వచ్చాయి. తెలంగాణ వేదికగా ఏపీ పక్క రాష్ట్రం కావచ్చు కానీ.. సాటి తెలుగు రాష్ట్రం. అందున సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా ఆ మాట అనకూడదు. మరోవైపు కళారంగాన్ని ఆదరించడం, సినీ పరిశ్రమను ప్రోత్సహించడంలో పక్క రాష్ట్రం వెనుకంజలో ఉందని చిరంజీవి వ్యాఖ్యానించారు. అంటే నంది అవార్డులను ఇవ్వాలన్నది చిరంజీవి అభిమతం గా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కన ఉండగానే ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చారు చిరంజీవి. నంది అవార్డులను పునరుద్ధరించే విషయంలో చంద్రబాబు ఒక ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చంద్రబాబు నంది అవార్డులను నిలిపివేశారన్న అభిప్రాయం వచ్చేలా చిరంజీవి వ్యాఖ్యలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ అభిప్రాయం తీసుకుంటూ వస్తుందనలో సందేహం లేదు. అందులోనూ సినీ పరిశ్రమకు సంబంధించిన పూర్తి



వ్యవహారాలన్నీ పవన్ కళ్యాణ్ చూస్తారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేనకు చెందిన కందుల దుర్గేష్ ఉన్నారు. ఆ ఇద్దరికీ చెబితే ఇట్టే పని జరిగిపోతుంది. కానీ చిరంజీవి మాత్రం చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం విమర్శలకు తావిస్తోంది. అనవసరంగా చంద్రబాబును ఇందులో ఇన్వాల్వ్ చేయడం ఏమిటనేది ఒక ప్రశ్న. ఏపీలో నంది అవార్డులను నిలిపివేసింది జగన్మోహన్ రెడ్డి. వాస్తవానికి తెలుగుదేశం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత నంది అవార్డులను ఇచ్చింది. అయితే 2017లో మొత్తం నాలుగు సంవత్సరాలకు సంబంధించి అవార్డులను ప్రదానం చేశారు. కానీ ఆ సమయంలో సొంతవారికి అవార్డులు ఇచ్చుకున్నారు అన్న విమర్శలు వచ్చాయి. ఇదే సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు విమర్శలు చేశారు.. అటు తరువాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నంది అవార్డులను పూర్తిగా ఇవ్వలేదు. కానీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు కనీసం నోరు తెరవలేదు. పోనీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఎవరు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. అటువంటప్పుడు నంది అవార్డుల విషయంలో చిరంజీవి ప్రత్యేకంగా ఇప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని చిన్నచూపు చూసి మాట్లాడడం ఏమిటనేది ప్రశ్న. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం విషయంలో సినీ పరిశ్రమ ఒకలా ఉంటుంది. ఏపీ ప్రభుత్వం విషయంలో మరోలా వ్యవహరిస్తోంది. ఎందుకంటే తెలంగాణలో సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల ఆస్తులు, పెట్టుబడులు ఎక్కువగా ఉన్నాయి. అందుకే వారి ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం విషయంలో భయము ఉంటుంది. కానీ ఏపీ మాత్రం కేవలం ప్రేక్షక వర్గానితోపాటు వీక్షక వర్గానికి మాత్రమే పరిమితం అయింది. కేవలం ఆదాయం ఇస్తుందే తప్ప సినీ పరిశ్రమ పెద్దలకు ఇక్కడ ఆస్తులు లేవు. అందుకే ఏపీ ప్రభుత్వం పై నోరు మెదిపే సినీ పరిశ్రమ వ్యక్తులు.. తెలంగాణ ప్రభుత్వం పై మాత్రం చాలా జాగ్రత్తగా మాట్లాడుతారు. అయితే చిరంజీవి చివరిగా ఒక మాట చెప్పారు. సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తేనే జీడీపీ పెరుగుతుందనేది చిరంజీవి వాదన. కానీ ఒక చిన్న పరిశ్రమ ఏడాది లావాదేవీలకు కూడా చిత్ర పరిశ్రమ సాటి రాదు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. వేలాదిమందికి ఉపాధినిస్తుంది ఓకే. సంప్రదాయ సాంస్కృతిక రంగం సినిమా. అంతవరకు ఓకే కానీ.. రాష్ట్ర అభివృద్ధిలో కీలకం అన్న విషయం మాత్రం ఉత్తమాటే. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ ఒక్కటే. నంది అవార్డుల పేరిట ఉన్న దానిని మార్చి గద్దర్ పేరిట ఇస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఏపీ ప్రభుత్వం ఇస్తే ఆ అవార్డులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. బహుశా ఏపీ ప్రభుత్వం ఆ ఆలోచనతోనే నంది అవార్డులను పునరుద్ధరించలేదు. కానీ చిరంజీవి వేదికపై యధాలపంగా మాట్లాడిన వ్యాఖ్యలు ఇంతటి దుమారానికి దారి తీయడం మాత్రం ఆందోళన కలిగిస్తోం.

## స్టీల్ పరిశ్రమ ద్వారా లక్ష మంది యువతకు ఉద్యోగాలు

-మొదటిపేజీ తరువాయిల

ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-- నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును సాకారం చేసి చూపించాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు సాకారం కావటంలో కషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారాలోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. అనకాపల్లిలో కేవలం స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదు..స్టీల్ సిటీకి శంకుస్థాపన జరిగింది. ఈ స్టీల్ ప్లాంట్ తో పాటు 11,198కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నెన్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నెస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయి. ఇంత వేగంగా పరిశ్రమకు భూసేకరణ, అనుమతులు ఇచ్చింది దేశంలో ఒక్క ఏపీలోనే. దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, రాష్ట్రం ఉంది. నిపుణులు, మానవ వనరులు ఏపీకి మాత్రమే సొంతం. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకూ, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకూ అన్నింటికీ ఏపీలో మెండైన అవకాశాలు ఉన్నాయి. కొత్త ఆలోచనలతో వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలని అందరికీ పిలుపునిస్తున్నాను. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావటం దేశంలో ఇదే తొలిసారి. బీపీసీఎల్ సహా పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల్లో రాష్ట్రానికి 20.35 లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్ నాలెడ్జి ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీ సెంటర్లు ఇలా కీలకమైన కేంద్రంగా విశాఖ మారుతుంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు పెట్టుబడి పెడుతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారుతుంది. పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తాం. కొత్తగా పోర్టులు, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు, జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిస్తాం. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం ఇస్తాం. ఈ పరిశ్రమ నిర్మాణంలో రైతులు తమ భూములను త్యాగం చేశారు. వారికి సహకారం అందించాలని కోరుతున్నాను. ఉక్కు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాభివద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మొదటిగా అనకాపల్లి జిల్లా యువతకు ఈ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను. ఆవిష్కరణల కోసం ఈ మెటలర్జీ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు.

## దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్

-మొదటిపేజీ తరువాయి

ముందు కోరుకున్నాను. ఏపీకి పెట్టుబడులు రావాలంటే చంద్రబాబు లాంటి దార్శనికత ఉన్న, విలువలు ఉన్న రాజకీయ నాయకుడు ఉండాలి. గతంలో రాష్ట్రం నుంచి పెట్టుబడులు వెనక్కు వెళ్లిపోయాయి. కానీ ఇప్పుడు అవి వెతుక్కుంటూ వస్తున్నాయి. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. కేవలం విజనరీ నేత చంద్రబాబు ఉండటం వల్లే సాధ్యం అవుతోంది. రాష్ట్రాన్ని సమర్థంగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అన్నారు.

## జనసేనలో అరవ రచ్చ

**కడప** : జనసేన పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జనసేన అధిష్టానానికి, స్థానిక నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేయాలని చూస్తుంటే, పార్టీలోని అంతర్గత విభేదాలు మాత్రం తీవ్రమవుతున్నాయి. తాజాగా అరవ శ్రీధర్ వ్యవహారం పార్టీలో సెగలు రేపుతోంది పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. త్రిసభ్య కమిటీని కూడా వేసి విచారణ జరిపింది. ఈ క్రమంలో ఆయనపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఇక చర్యలు తీసుకున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, ఆయన మళ్ళీ పార్టీ జెండాతో కార్యక్రమాలు నిర్వహించడం వివాదానికి కేంద్రబిందువైంది. పార్టీ పరంగా ఆయన దూరంగా ఉండాలని అధిష్టానం చెప్పినా, శ్రీధర్ మాత్రం క్షేత్రస్థాయిలో జనసేన జెండాతో పర్యటనలు చేయడం స్థానిక నేతలను అయోమయంలో పడేస్తోంది. అరవ శ్రీధర్ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుండటం సమాంతర వ్యవస్థగా మారిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇది కేడర్ మధ్య చీలికకు దారితీస్తోందని అధిష్టానానికి ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం, ఇటీవల జరిగిన కొన్ని పార్టీ అంతర్గత సమావేశాల్లో అరవ శ్రీధర్ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇప్పటికే కొంతమంది నేతలు ఆయనను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీ నుండి ఎలాంటి పిలుపు లేకపోయినా, కీలక నాయకులు పాల్గొనే సభల్లో, కార్యక్రమాల్లో ఆయన ప్రత్యక్షం కావడం స్థానిక నేతలకు ఇబ్బందిగా మారింది. జనసేనను ఇరుకున పెట్టడానికి వైసిపి వంటి ప్రత్యర్థి పార్టీలకు అరవ శ్రీధర్ వ్యవహారం ఒక ఆయుధంగా మారింది. ఒకవైపు క్లీన్ ఇమేజ్ కోసం ప్రయత్నిస్తున్న జనసేనకు, అరవ శ్రీధర్ లాంటి వ్యక్తుల వల్ల కలిగే డ్యామేజ్ తక్కువేమీ కాదు.

## తిరుమలలో క్రెడిట్ వార్

**తిరుమల** : తిరుమలలో తాజాగా ప్రారంభమైన 'ఫుడ్ సేఫ్టీ ల్యాబ్' క్రెడిట్ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈ ల్యాబ్ ఏర్పాటు తన చొరవతోనే జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. 'క్రెడిట్ చోరీ' చేయడంలో చంద్రబాబు కొత్త రికార్డులు సృష్టిస్తున్నారంటూ ఎద్దేవా చేసింది. జగన్ హయాంలోనే పునాది: గత జగన్ ప్రభుత్వ హయాంలోనే తిరుమల నాణ్యతా ప్రమాణాల కోసం ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఈటూాంఎకి ప్రతిపాదనలు పంపినట్లు వైఎస్సార్‌సీపీ తెలిపింది. ఆగస్టు 2023లోనే ప్రకటన: దీనికి సంబంధించి ఆగస్టు 2023లో ఈటూాంఎ సీఈఓ కమలవర్ధన్ రావు టీటీడీ అధికారులతో సమావేశమయ్యారని, ఆ రోజే ల్యాబ్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేస్తూ ఒక వీడియోను విడుదల చేసింది. ట్విట్టర్ వేదికగా విమర్శలు: గత ప్రభుత్వం చేసిన కృషిని ఇప్పుడు తన ఖాతాలో వేసుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వైసీపీ ట్వీట్ చేసింది. తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు సుమారు రూ. 20 కోట్ల వ్యయంతో, అత్యాధునిక పరికరాలతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని సీఎం చంద్రబాబు ప్రారంభించగా, ఇది తమ హయాంలోనే మంజూరైన ప్రాజెక్టు అని వైసీపీ ఆధారాలతో సహా వాదిస్తోంది.

## కొత్త జిల్లాల వారీగా జడ్పీలకు రంగం సిద్ధం

**విజయవాడ** : ఆంధ్రప్రదేశ్‌లో పాలనా వికేంద్రీకరణ దిశగా మరో కీలక అడుగు పడబోతోంది. కేవలం రెవెన్యూ జిల్లాలకే పరిమితం కాకుండా, స్థానిక సంస్థల పరిధిలోనూ సమూల మార్పులకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా జిల్లా పరిషత్తుల పునర్విభజన ప్రక్రియ ద్వారా గ్రామీణ పాలనను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చినప్పుడు, అది కేవలం రెవెన్యూ, పోలీసు యంత్రాంగానికే పరిమితమైంది. కానీ, క్షేత్రస్థాయిలో నిధుల మంజూరు, గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో కీలక పాత్ర పోషించే జిల్లా పరిషత్తులు మాత్రం పాత 13 జిల్లాల ప్రాతిపదికనే కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి మారబోతోంది.

# ముత్యాల సిద్ధార్థ అకాలమరణంపట్ల తీవ్ర దిగ్భ్రాంతి!..

### తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు!..




**వి.ఆర్.పురం,మర్చి23(ప్రజాజ్యోతి)**తెలుగుదేశం పార్టీపోలవరంజిల్లా!బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల రామారావు కుమారుడు ముత్యాల సిద్ధార్థ,అకాల మరణం పట్ల తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిద్ధార్థ,మృతి పార్టీకితీరనిలోటని ఆయన పేర్కొన్నారు.సోమవారం ఈసందర్భంగా తెలుగుదేశంపార్టీ మాజీ జడ్పి.టి.సి,సభ్యులు ముత్యాల రామారావును మంత్రి చరవాణి ద్వారా పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజలకు సేవచేయాలనే తపనతో ముందుకు సాగిన సిద్ధార్థ వంటి యువనాయకుడిని కోల్పోవడం పార్టీకి పెద్దనష్టమని అన్నారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.తెలుగుదేశంపార్టీ తరఫున అన్నివిధాలుగా అండగా ఉంటుందని,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉన్నారని అధైర్య పడొద్దని చెప్పారు.

# టీకాలతో పాడి పశువులకు రక్ష డాక్టర్ అనిల్ పిలుపు



**తేది. 24/03/2026.ప్రజా జ్యోతి న్యూస్ :** పాతపట్నం మండలం రంకిని గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారు సోమవారం నాడు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొరసవాడ పశు చికిత్సలయం పశు వైద్యాధికారి డాక్టర్ బాల చెల్లి అనిల్ మాట్లాడుతూ పాడి పశువులకు టీకాలు వేయించడం ద్వారా వాటిని వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవచ్చునని తెలిపారు. అలాగే క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఈ టీకాలు వేయించడం ద్వారా పశువులలో రోగ నిరోధక శక్తి బాగా పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంకినిఅ గ్రామ పంచాయతీ సర్పంచ్ డబారు సింహాచలం , పశువైద్య సిబ్బంది , పాడి రైతులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు 13 మంది విద్యార్థులు గైర్హాజరు....



**హోళగుంద,మార్చ్ 23,ప్రజా జ్యోతి న్యూస్-** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సోమవారం 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారులు సుధారాణి, కబీర్ సాబ్ తెలిపారు.సోమవారం గణిత పరీక్షకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్ష కేంద్రాలలో మొత్తం 703 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా 690 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎం ఈ ఓ లు తెలిపారు.

# గ్యాస్ కష్టాలు.. కళ్లకు 'కట్టె'నట్టు..

### హోటళ్లు నడపలేమంటున్న నిర్వాహకులు..



**బనగానపల్లె ప్రతినిది. ప్రజా జ్యోతి మార్చి 23 :** పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పుడే ఆగేలా లేదు. గ్యాస్ దొరకదేమోనన్న భయంతో జిల్లాలో చాలా మంది కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. ఇంకొందరు గ్యాస్ లభించక సంప్రదాయ పొయ్యిలపై వంట చేస్తున్నారు. మళ్లీ 20 ఏళ్లు వెనక్కి వెళ్లినట్టు కనిపిస్తోంది. ఎక్కడికక్కడే కట్టెలు, బొగ్గు ఆధారిత పొయ్యిలు దర్శనమిస్తున్నాయి. కరెంట్ స్టౌలనూ విరివిగా వాడుతున్నారు. తాజాగా మహానంది మండలంలో పలు హోటళ్లలో కట్టెల పొయ్యిలపై వంటలు చేస్తూ కనిపిస్తున్నాయి. ఓ వైపు గ్యాస్ కష్టాలు పడుతూనే మరికొందరు భోజన క్రియలు మాత్రం కట్టెల పోయి వంటను ఆస్వాదిస్తూ పాతకాలపు రోజులను గుర్తు చేసుకుంటున్నారు. ఒక్క గ్యాస్ కొడతా లేదంటూనే కళ్ళకు కట్టినట్టు గ్యాస్ కొరతలు కనిపించడం గమనార్హం. ఇదిలానే కొనసాగితే హోటల్స్ రెస్టారెంట్లు నడపడం చాలా కష్టతరమని హోటల్ యజమానులు పాపోతున్నారు. ఇక ఇళ్లలో గ్యాస్ మీద వంట చేయాలంటేనే అబ్బా అనే ధోరణిలో ఉన్నారు. చూడాలి మరి ఈ వార్ ఇంకెన్నాళ్లు కొనసాగుతుందో? గ్యాస్ కష్టాలు ఎప్పుడు తీరుతాయో.

# ప్రతీనోటా రామనామమే!..
# అందరిచూపు శ్రీరామగిరి వైపే!..

### ప్రతీఅడుగు శ్రీరామగిరి వైపే!..
### శ్రీరామరామ రామేతి!మనోరమే రమే రమే!..
### సహాస్రనామ తత్తుల్యం రామనామ వరాననే!..
### రామనామంలో అద్భుతశక్తి ఉంది!..
### శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!...






వి.ఆర్.పురం,మార్చి23(ప్రజాజ్యోతి)శ్రీరామ,రామ,రామేతి మనోరమే రమే,రమే,సహాస్రనామతత్తుల్యశీ రామనామ, వరానని.ఈరామనామంలో అద్భుతశక్తి సామర్థ్యాలున్నాయని,రామ నామంజపించినా,శ్రీసీతారాముల కళ్యాణం చూసినా అద్భుతమైన ఫలితాలు ఆశించవచ్చునని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం ప్రజాజ్యోతి ప్రతినిధి నాగేంద్రబాబుకి,ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**ఈసందర్భంగా కొన్నిముఖ్యమైన విశేషాలు!...**

ప్రశ్న:-లిఆలయనిర్మాణం ప్రత్యేకతలు దీనిని నిర్మించినదేవరు?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో,ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోభద్రాచలరామాలయ పుణ్యక్షేత్రం నిర్మాణానికంటే ముందుగానే,శ్రీరామగిరి ఆలయం పుణ్యక్షేత్రం ఉందని పురాణాల ద్వారా తెలుస్తుంది.ఈ ఆలయాన్ని మాతంగముని నిర్మించినట్లు చరిత్ర చెబుతుంది.ఈ ఆలయంలో అద్భుతమైన శక్తులు ఉన్నాయని భక్తులు కోరినకోర్కెలు తీరుతాయని భక్తులు నమ్ముతారు.ఇది 100%నిజం కూడా!...

ప్రశ్న: శ్రీరాముని,గురించి కొన్ని విషయాలు మీమాటల్లో చెప్పండి?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు:శ్రీరాముడు సుగుణాభిరాముడు,రామనామంఎంతో మధురానుభూతిని కలిగిస్తుంది.పాపాలను తొలిగించే అద్భుతమైన శక్తి రామనామంలో ఉంది.శ్రీరాముడికి సేవలు చేయడం నాపూర్వజన్మ శుక్రుతంగా భావిస్తా.

ప్రశ్న:శ్రీరామగిరికి ఆపేరు ఏలావచ్చింది?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు:ఈ ప్రాంతంలోఅంటే ఇక్కడ స్వామివారు ధ్యానంచేస్తున్న తరుణంలో దక్షిణముఖంతో అద్భుతమైన కాంతివెలుబడి ఎంతో దేదీవ్యమానంగా కనిపించారని అందుకే ఇక్కడ వెలసిన శ్రీరాముడిని సుందర రాముడిగా!ధ్యానం చేసినందున యోగ రామునిగా ప్రజలు పిలుస్తారు.రాముడు చేసిన "గిరి"కాబట్టి శ్రీరామగిరిగా ప్రసిద్ధి చెందింది.

ప్రశ్న:దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీకారంచుట్టింది ఇక్కడే?అంటే శ్రీరామగిరిలోనే నిజమేనా?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు: గతంలో అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇక్కడ ఎన్నో ప్రత్యేకతలు ఉండేవి.ఇక్కడ నిర్వహించే కళ్యాణ మహోత్సవానికి ఎంతో ప్రత్యేకమైన,నియమ,నిష్టలు,ఉమ్మడి రాష్ట్రంలో ఇమిడిఉండేవి ప్రస్తుతంఉమ్మడిరాష్ట్రంవిడిపోయి 12 ఏళ్ళుకావస్తుంది కొన్ని నియమ నిబంధనలు ప్రస్తుతం నిర్వహించడంలేదు.గతంలో ఇక్కడ కళ్యాణతంతు నిర్వహించాకే భద్రాచలంలో నిర్వహించే ప్రత్యేకపద్ధతి ఉండేదట.అంటే ఈప్రసిద్ధ క్షేత్రానికి ఎంత పేరుప్రతిష్టలు కలిగిఉండేదో అర్థంచేసుకోవచ్చు.

ప్రశ్న:-ఇంతటిచరిత్రను సంతరించుకున్న శ్రీరామగిరి దేవాలయం ప్రస్తుత పరిస్థితుల్లో సరైన రోడ్డుసౌకర్యంలేక,భక్తులు పడే ఇబ్బందులు చైర్మన్ గా అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తే బాగుంటుంది దానిపై మీఅభిప్రాయం ఏంటీ?

జవాబు చైర్మన్ సుదర్శన్ రావు:అందరిదీ అదేఅభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,దృష్టికితీసుకు వెళ్లాం.పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రాంతాం అందుకే రోడ్డు వేసే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి.దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు సౌకర్యానికి గట్టి ప్రయత్నం చేస్తా.అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,తో కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,దృష్టికి తప్పకుండా తీసుకు వెళ్తా!ప్రస్తుతం అవసరం రీత్యా మరమ్మతులు అంటే గ్రావేల్ వెయిస్తాం.

ప్రశ్న:ఏర్పాట్లు ఏలా జరుగుతున్నాయి.శ్రీసీతారాముల కళ్యాణానికి భక్తులు భారీగావచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్లానింగ్ ఏమైనా ఉందా?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు: ముందుగా ఎప్పటిలానే "చలువపందిళ్ళు"భక్తులకు భోజన ఏర్పాట్లు,త్రాగునీరు సౌకర్యాలు,శ్రీ సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు,దర్శనానికి ప్రత్యేక కౌంటర్లు,ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నాం.గత ఏడాదికంటే ఈఏడాది భారీగా భక్తులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకుదగ్గ ఏర్పాట్లు చేస్తున్నాం.

ప్రశ్న:శ్రీసీతారాములకు సేవచేసే భాగ్యం మీకుకల్పించారు.శ్రీసీతారాముల సేవచేయడం మీకుకలిగిన పూర్వజన్మశుక్రుతంగా భావిస్తున్నారా?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు:ఔను నిజంగా 400 సంత్సరాల చరిత్రకలిగిన యోగరాముని నిలయం శ్రీరామగిరి ఆలయం ఈఆలయానికి చైర్మన్ గా!సేవలుఅందించడం ఎన్ని జన్మలపుణ్యమో!ఈప్రాంతంలో ప్రతీఅడుగు చరిత్రికఘట్టమే,27 శ్రీరామనవమి,30న దొంగలదోపు ఉత్సవం,అన్నీఏర్పాట్లు శ్రీసీతారాముల ఆశీస్సులతో, శ్రీరామగిరి ప్రజలఅండదండలతో,సర్పంచ్ పులి సంతోష్ కుమార్,చొరవతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నాం.ఇక్కడ అంతా రామనామస్మరణతో వరరామచంద్రాపురంమండలం, శ్రీరామగిరి గ్రామం మారుమ్రోగుతున్నాయి.ఈ అద్భుతమైన ఘట్టం కోసం వేలాదిగా ప్రజలుఎదరు చూస్తున్నారు.తెలంగాణ,చత్తీస్గడ్,ఒరిస్సా,నుండిభక్తులు భారీగాతరలివచ్చే అవకాశాలు ఉన్నాయి.

ప్రశ్న:భద్రత ఏర్పాట్లు చేస్తున్నారా?నాలుగు రాష్ట్రాల ప్రజలు,అధికారులు,ప్రజా ప్రతినిధులు,శాసన సభ్యురాలు మిరియాల శిరీషాదేవి,బాలల హక్కుల కమీషన్ సభ్యులు,ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ చైర్మన్ ఉండవల్లి గాంధీబాబు, అధితులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.ఏర్పాట్లు ఏలా ఉన్నాయి?

జవాబు:చైర్మన్ సుదర్శన్ రావు, ఎక్కడా ఇబ్బంది లేకుండా ఎప్పటిలానే పోలీస్ శాఖ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్,ఎస్సై సంతోష్ కుమార్,భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.గట్టిభద్రత చర్యలు చేపట్టారు.

# డా.బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పాలి

### మున్సిపల్ అధికారుల కు వినతి పత్రం అందజేసిన దళిత నేతలు.



**మార్చి 23 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ) :** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, దళితుల ఆశా జ్యోతి డా.బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహమును ఎమ్మిగనూరు మున్సిపల్ తీర్మానం నం:153/2012 ఆమోదం మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో న్యూ మున్సిపల్ కార్యాలయం సమీపమున రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా గల పార్క్ రోడ్డు డివైడర్ యందు నెలకొల్పాలని సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కోర్ కమిటి సభ్యులు కదిరికోట ఆదెన్న ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటి-2026 సభ్యులు మున్సిపల్ ఇంఛార్జి కమిషనర్, డి.ఈ.నీరజ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి విశిష్ట సేవలు అందించి జాతి సమైక్యతకు, దేశ సమగ్రతకు తన అర్థ శతాబ్ద రాజకీయ జీవితాన్ని దేశం కోసం దార పోసిన గొప్ప దేశభక్తుడు అని, భారత రాజ్యాంగ పరిరక్షణకు కాపలాదారుడుగా వ్యవహరించి భారతదేశ ప్రజల హృదయాలలో నేటికీ చిరస్మరణీయుడుగా నిలిచిపోయిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహంను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మానం ఆమోదం పొంది రాజశ్రీ జిల్లా కలెక్టర్ వారి అనుమతి నిమిత్తం ప్రతిపాదనలను మున్సిపల్ కార్యాలయం ఆర్. ఓ.సి. నెంబర్:2820/2012/జి1. తేది:10.10.2012 న పంపడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏప్రిల్ 5న డా.బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకొని భూమి పూజ చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కదిరికోట వెస్లీ సునీల్, గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఆర్ అండ్ బి సూపర్ వైజర్ ప్రభు కుమార్, రుద్రాక్షల దస్తగిరి బుడగ జంగం, సుమాల అంతోని, గుడికల్ స్వామి దాసు,సప్పోగు తిమ్మన్న, రోజా ఆర్ట్స్ ఉసేని, కూలూరు ఇసాక్, కనకవీడు రాజు, దివాకర్ చైతన్య మాదిగ, సుమాల రాజు, అల్వాల నాగరాజు, కోటేకల్ చిన్నప్ప, చిలకలడోణ దానియల్, మాచాపురం మాల గంగన్న, సోగనూరు రాముడు, కందనాతి లాజరు, ఎర్రకోట అరుణ్, కడివెళ్ళ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# సుంకలమ్మ దేవి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

### ఆలయ నిర్మాణానికి రూ.75000/- విరాళం అందించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్

### గ్రామ అభివృద్ధికై ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ



**హోళగుంద, మార్చ్ 23, ప్రజా జ్యోతి న్యూస్-**మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో వెలసిన గ్రామ దేవత సుంకలమ్మ దేవి ఆలయ నిర్మాణానికి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ తమ వంతు సహాయంగా రూ.75,000/- రూపాయలను విరాళంగా అందించారు. ఆలయంలో ఫ్లోరింగ్ గ్రానైట్, టైల్స్ తదితరాల కోసం విరాళం అందించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయన సేవలను కొనియాడుతూ శాలువాలు కప్పి, పూలహారాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఈబీజీ గోవింద్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ దేవత సుంకలమ్మ దేవి ఆలయ నిర్మాణం అనేది ప్రతి ఒక్కరి భక్తి, బాధ్యతల ప్రతిబింబమని తెలిపారు. అందరూ ఐక్యంగా సహకరిస్తే గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని పిలుపునిచ్చారు.అదేవిధంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్,మండల మైనారిటీ అధ్యక్షుడు మోయిన్,మర్లమడికి గ్రామ టీడీపీ నాయకులు,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనే లక్ష్యం

### బీసీల హక్కుల కోసం బి సి వై పార్టీ సింహ గర్జన

### మా పార్టీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

### మార్చి 31లోగా స్పందించకుంటే ఆమరణ నిరాహార దీక్ష..!

### బి సి వై పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్జున్ వాల్మీకి

### జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన బి సి వై పార్టీ నాయకులు





**హోళగుంద, మార్చ్ 23, ప్రజా జ్యోతి న్యూస్**-గత 79 ఏళ్లుగా సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ వివక్షకు గురవుతున్న వెనుకబడిన తరగతుల అభ్యున్నతే లక్ష్యంగా బీసీవై పార్టీ తమ పోరాటాన్ని ఉధృతం చేసింది. పార్టీ నిర్వహించిన "బీసీ సింహ గర్జన" ద్వారా రూపొందించిన ఐదు ప్రధాన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరుతూ బి సి వై పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్జున్ ఎల్లార్తి అర్జున్ వాల్మీకి,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అర్జున్ వాల్మీకి మాట్లాడుతూ బీసీల సర్వతోముఖాభివృద్ధి కోసం బి సి వై పార్టీ ఐదు కీలక అంశాలను ప్రభుత్వం ముందు ఉంచిందనీ

1.బీసీ రక్షణ చట్టం: బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలి.
2.రాజధానిలో భూమి కేటాయింపు: అమరావతి రాజధాని ప్రాంతంలో బీసీల కోసం 1000 ఎకరాల భూమిని కేటాయించాలి.
3.కుల గణన: రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలి.
4.44 శాతం రిజర్వేషన్లు: విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలి.
5.నిధుల విడుదల: బీసీ కార్పొరేషన్లకు పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలనే 5 ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచిందని పేర్కొన్నారు.

ఈ డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వానికి మార్చి 31 వరకు గడువు విధిస్తున్నట్లు పార్టీ ప్రకటించిందని తెలిపారు.ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించని పక్షంలో, తమ పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11వ తేదీ నుండి శాంతియుత మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతారని పార్టీ స్పష్టం చేశారని గుర్తు చేశారు.జిల్లా యంత్రాంగం ఈ విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, బీసీల ఆకాంక్షలను నెరవేర్చాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అర్జున్ వాల్మీకి,పార్టీ ప్రతినిధులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## గుంతకల్ ఆర్డీవో,ఏబి వి ఎస్ బి. శ్రీనివాస్, గుంతకల్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు

### చేపట్టిన తర్వాత, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డా.బిఎస్. కృష్ణారెడ్డి భేటీ



**గుంతకల్లు మార్చి 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ కి స్పెషల్ ఆఫీసర్ గా గుంతకల్లు ఆర్డీవోఏబి వి ఎస్ బి. శ్రీనివాసులు నియమించడం పట్ల ఆయన కార్యాలయంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డాక్టర్ బి ఎస్ కృష్ణారెడ్డి కలిసి అభినందనలు తెలియజేస్తూ, శాలువాతో సత్కరించడమై నది. ఈ సందర్భంగా మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా మున్సిపల్ యాక్ట్ కేసులపై చర్చించడం జరిగింది. టౌన్ ప్లానింగ్, శానిటేషన్,రెవెన్యూ సెక్షన్, ఇంజనీరింగ్ సెక్షన్, తదితర వాటిలో ఉన్న సివిల్ సూట్లు, పి ఎల్ సి ల గురించి, వివరించడం జరిగింది.న్యాయ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని సందర్భంగా తెలిపారు. మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ కోసం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పనిచేస్తుం దని బిఎస్ కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## వైభవంగా చౌడేశ్వరి దేవి జ్యోతి మహోత్సవం.



**బనగానపల్లె ప్రతినిది. ప్రజా జ్యోతి మార్చి 23** :బనగానపల్లె నియోజకవర్గం లోని నందవరం గ్రామంలో అర్ధరాత్రి నుండి చెన్నకేశవ స్వామి ఆలయంనుండి చౌడేశ్వరి దేవి అమ్మ వారి జ్యోతి మహోత్సవం వేడుకలు అంగరంగ వైభోవంగా జరిగాయి తోగట వీర క్షత్రియుల భక్తి నృత్యాలు చౌడేశ్వరి నామస్మరణ తో ఆలయ ప్రాంగణమంతా ఆద్యాత్మిక శోభ సంతరించుకుంది కొందరు భక్తులు తమకోరికలు తీరడానికి అగ్ని గుండం పైన నడిచి మొక్కులు తీర్చుకున్నారు ఈ మొహోత్సవానికి విక్షించెందుకు వేలాది మంది భక్తులు కర్నాటక.తమిలనాడు తెలంగాణ తదితర రాష్ట్రాల నుండి తరలి వచ్చారు

# డివైఎఫ్ఐ మరియు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95వర్ధంతి



**గుంతకల్లు మార్చి 23 (ప్రజా జ్యోతి):** భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చిన్నత నం నుంచే జాతీయ భావాల ను పెంపొందించుకొని దేశ స్వాతంత్రం కోసం 23 సంవ త్సరాల చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ దేవ్ లు అని ఆయన కొనియాడారు. ప్రస్తుతం దేశంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఇస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రోజు రోజుకి ప్రజలపై భారాలు పెరిగిపోతున్నాయని ఆయన తెలిపారు.ప్రధానంగా నిరుద్యో గం, డ్రగ్స్,గంజాయి దేశంలో తాండవం చేస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలని ప్రవేట్ పరం చేయ డం వలన చదువుకున్న యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఎక్కడెక్కడికో వలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిం దని ఆయన తెలిపారు. యువత డ్రగ్స్ గంజాయి, వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుం టున్నారని ఆయన వివరించారు. కాబట్టి అమరవీరుల స్ఫూర్తితో భవి ష్యత్తులో నిరుద్యోగం డ్రగ్స్, గంజాయిపై యువతను చైత న్యవంతం చేస్తూ వాటికి వ్యతి రేకంగా పోరాడాల్సిన అవస రం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా భవిష్య త్తులో యువత చైతన్యమై పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు వివరించారు. కార్యక్రమంలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి రంగా , ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, రామంజి, భాష నాయక్, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మాఫియాను అరికడదాం

### డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఆదిల్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (ప్రజా జ్యోతి) :** అమరవీరుల స్వతంత్ర సమరయోధులు స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మాఫియా నిర్మూలనకై పోరాడదామని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్,ఎస్ కే ఆదిల్,తెలిపారు భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్,వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా ఎస్కే మస్తాన్ షరీఫ్,ఆదిల్, మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజు గురు,సుఖ్ దేవ్ లను, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు, నేడు సమాజమును పట్టిపీడిస్తున్న గంజాయి డ్రగ్స్ ఉంటే మత్తు పదార్థాల మత్తులో యువత భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని అన్నారు డ్రగ్స్,గంజాయి, మాఫియా,తమ వ్యాపార లాభాల కోసం చిన్న పిల్లలు చదివే పాఠశాలను కూడా విస్తరింపజేశారన్నారు నేటి ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు నిర్మూలన అవసరం అన్నారు డ్రగ్స్ అంతం ఙఖీ× పంతం గా ముందుకు సాగుదామని భవిష్యత్తులో అమరవీరుల త్యాగస్ఫూర్తితో ఉద్యోగ ఉపాధి కల్పన కోసం డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం మెరుగైన సమాజం కోసం ముందుకు సాగుతామని ఈ పోరాటంలో యువత కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు ముడుమాల ఓబుల్ రెడ్డి బద్వేల్ ఉపాధ్యక్షులు సుధాకర్ సహాయ కార్యదర్శి నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఫైర్.

### విజయమ్మ లేఖపై స్పందించిన ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి.



**ఎమ్మిగనూరు మార్చ్ 23 (ప్రజా జ్యోతి ):**పట్టణంలోని ఆర్ ఁ బి అతిథి గృహంలో విజయమ్మ లేఖపై స్పందిస్తూ న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి. పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ, "ఇది మహిళల ఆస్తి హక్కులకు సంబంధించిన విషయం గానీ, జగన్ రెడ్డి కుటుంబానికి మాత్రమే సంబంధించిన వ్యక్తిగత సమస్య కాదు" అని పేర్కొన్నారు.తన తండ్రి పాలన సమయంలో రూ.43 వేల కోట్ల ఆస్తులు సంపాదించిన జగన్ రెడ్డి, చట్టప్రకారం తన తల్లి మరియు చెల్లికి సమాన హక్కులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. మహిళల ఆస్తి హక్కులు రక్షితంగా ఉండాలంటే మహిళా లోకం జగన్‌ను నిలదీయాలని ఆయన అన్నారు. ప్రజల ధనం, మానం, ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఉంటుందని, అలాంటి విలువలు లేని వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా అని ప్రశ్నించారు.సునీతకు అండగా నిలిచి మహిళల ధన, మాన, ప్రాణాలు మరియు ఆస్తి హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి, చెల్లిని గౌరవించే భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాక్ష్యాధారాలను ధ్వంసం చేయడం భారతీయ శిక్షాస్మృతి (ౠజ) ప్రకారం తీవ్రమైన నేరమని, ప్రజలకు న్యాయం చేయాల్సిన వ్యక్తి ముందుగా తన కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.2004 సంవత్సరంలో తన ఆస్తి రూ.1.74 కోట్లు మాత్రమేనని ప్రకటించిన జగన్ రెడ్డి, తరువాత తన తండ్రి అధికారాన్ని ఉపయోగించుకుని భారీ స్థాయిలో అక్రమ ఆస్తులు సంపాదించారని సీబీఐ న్యాయస్థానంలో చార్జ్‌షీట్లు దాఖలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే తన పాలనలో మద్యం కుంభకోణంలో రూ.3,500 కోట్ల అక్రమాలు జరిగినట్లు ాఋ గుర్తించిందని, టీటీడీ లడ్డూ వ్యవహారం సహా అనేక అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ మహిళా నాయకులు, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కలిసిన , వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, మార్చ్ 23 :** చెన్నూరు మండలం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమారి ని మండల వైసీపీ నాయకులు మండల అధ్యక్షులు చీరల సురేష్ యాదవ్ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎస్వి నారాయణరెడ్డి ఎంపీటీసీ నాగిరెడ్డి, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నిత్య పూజ్య, రామాంజనేయులు, ఎంపిటిసి చంద్ర, , పార్టీ నాయకులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ విజయ్ కుమారి శుభాకాంక్షలు తెలిపి తెలిపినారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండి ఎన్ని సమస్యలు ఈ విధంగా చర్యలు చేపడతానని అన్నారు

## చిన్నారి అరోగ్యం మెరుగుపడాలని ఆ నలుగురు సేవాసమితి ఆర్థిక సహాయం



**గుంతకల్లు మార్చి 23 (ప్రజా జ్యోతి):**ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఒక చిన్నారి ఆరోగ్యం మెరుగుపడాలని ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారికి మేమున్నా మనే భరోసా ఇవ్వడమే మా ముఖ్య ఉద్దేశ్యం. అవసరం ఎక్కడ ఉంటుందో...ఆ నలుగురు సేవా సమితి అక్కడే ఉంటుంది.మానవత్వ మే మా మార్గం, సేవే మా లక్ష్యం అని ఆ నలుగురు సేవాసమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ తెలిపారు.

## మృతదేహానికి నివాళలు



**బనగానపల్లె ప్రతినిది మార్చి 23ప్రజా జ్యోతి :** బనగానపల్లె నియోజకవర్గంబనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అకుమల్ల దాసన్న (వయసు 50 సంవత్సరాలు) మృతి చెందడంతో మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అవుకు మండలం వైఎస్ఆర్పిపి అధ్యక్షుడు కాటసాని తిరుపాల్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలోవైఎస్సార్సీపీ నాయకులు వంగాల సురేష్ కుమార్ రెడ్డి,గాలి హనుమంతు రెడ్డి, ఇల్లూరు శివ ప్రసాద్ రెడ్డి,కైప ప్రతాప్ రెడ్డి,మీరాపురం మనోహర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు

# మెలియాపుట్టిలో ఆదివాసి ప్రజాసమస్యల పరిష్కారవేదిక



**మెలియాపుట్టి (ప్రతినిధి )ప్రజా జ్యోతి మార్చి 23 :** ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో గల లక్ష్మి కళ్యాణ మండపంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల భోజిరెడ్డి అధ్యక్షతన ఆదివాసీల సమస్యలపై ధర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీలు మెలియాపుట్టి మండలం లో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని, అలాగే ప్రత్యేకంగా గిరిజన మహిళలలకు ఉన్నత విద్య కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వినతి పత్రాలు అందించారు. అలాగే దీనబందపురం గ్రామస్తులు గ్రానైట్ ఫ్యాక్టరీలు ఎక్కువ అవ్వడంతో అనారోగ్య సమస్యలు మరియు పంట నష్టం జరుగుతున్నందున, ఫ్యాక్టరీల నిలుపుదల మరియు అనుమతులు నివారించాలని కోరడంతో ఆ గ్రామాన్ని సందర్శించి, ఫ్యాక్టరీల వల్ల వచ్చే కాలుష్యము వల్ల అక్కడి ఆదివాసీలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టి కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం జరుగుతుందని, ఆదివాసీలు కు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినీ గురుకుల అధ్యక్షురాలు ఎస్ హేమలత, గిరిజన ఐక్యవేదిక శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు చౌదరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిడ్డక తేజేశ్వరరావు, జడ్పిటిసి గూడ ఎండయ్య, మాజీ ఎంపీపీ బైరసింగి లక్ష్మీనారాయణ,గిరిజన చైతన్య వేదిక జిల్లా అధ్యక్షురాలు బైరిసింగి ధరణి, జిల్లా టిడిపి పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖరరెడ్డి తో పాటుగా కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే బీవీ కి వినతి పత్రం అందించిన రెడ్డి సంఘం



**ఎమ్మిగనూరు మార్చ్ 23(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని ఆర్ ఓ బి అతిథి గృహంలో రెడ్డి కమ్యూనిటీ సంఘం సభ్యులు ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగ రెడ్డి సంఘం పెద్దలు రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్మాణం మరియు రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. కమ్యూనిటీ ఐక్యత, సామాజిక అభివృద్ధి మరియు యువతకు ఉపయోగపడే కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం సహకారం అందించాలంటూ తమ అభిప్రాయాలను తెలియజేశారు.అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, సమాజంలోని ప్రతి కమ్యూనిటీ పురోగతికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం పెద్దలు, నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# ఆచంట రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న శాప్ డైరెక్టర్ దంపతులు





**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులు సోమవారం ఆచంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ?ఆలయానికి విచ్చేసిన శాప్ డైరెక్టర్ జగదీశ్వరి దంపతులకు ఆలయ అధికారులు మరియు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి, ఘనంగా సత్కరించారు.

**ప్రసాదం మరియు చిత్రపట అందజేత.**

?దర్శనానంతరం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ ) జగదీశ్వరి, విజయ నాయక్ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జేష్ఠ రామకృష్ణ, పడమటి రవి, రాజుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఆకాలవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## : వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్లు మార్చి 23 (ప్రజా జ్యోతి):** అకాల వర్షలతో పంటలు నష్టపోయిన రైతులందరికీ కూటమి ప్రభుతో నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామి రెడ్డి ఆదేశాల మేరకు రైతు విభా గం ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాల యంలో ఆర్డిఓ ను కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగిం ది. ఈ సందర్భంగా వై. నైరుతి రెడ్డి మాట్లాడుతూ మార్చి18 తేదీన బుధవారం రాత్రి అనంతపురం జిల్లా వ్యాప్తంగా విచిన ఈదురు గాలులు, ఆకాల వర్షాల కారణంగా గుంతకల్లు నియోజకవర్గం లోని మూడు మండలలో గుంతకల్లు మండలోని అయ్యావారి పల్లి,ఇమామ్ పురం గ్రామాలలో మరియు పామిడి మండలోని జి.కొట్టా ల, కొండాపురం, అక్కజం పల్లి, దేవర పల్లి గ్రామాలతో పాటు జిల్లా వ్యాప్తంగా మరియు గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా విపత్తు కారణంగా మొక్కజొన్న, మామిడి, అరటి, ఖడంగ్లా, చిని,వరి, మేరప, టమోటాతో పాటు తదితర పంటలు నష్టపో యినా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టా పరిహారం అందించి అదుకువాలని, గతంలో వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పు డు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విపత్తు సంభ వించిన సమయంలో 15 రోజుల్లో నష్ట పరిహారం చెలిం చటం జరిగింది. గతంలో మిర్చి, వరి, అరటి, కంది తదితర పంట లకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదుకున్నారు. చంద్ర బాబు నాయుడు అధికారం చేపట్టి నప్పటి నుంచి రైతులు అపారంగా నష్టపోయారాని, కూటమి ప్రభుత్వం ఒక్క రైతు లను ఆదుకున్న దాఖలాలు లేవని. ఇప్పటికైనా వెంటనే స్పందించి గుంతకల్లు నియోజ కవర్గం వ్యాప్తంగా ఉన్న గ్రామా లలో అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం వెంటనే ఆదుకో వాలని. లేనిపక్షంలో వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామ ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్, పట్టణ, మండల అధ్యక్షులు జగదీష్వ ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండిఆర్. ఖలీల్, బిసి సెల్ నియోజక వర్గం అధ్యక్షులు రంగనాయ కులు,యూత్ వింగ్ నియోజ కవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్,వాలెంటర్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు పవన్,పార్టీ మండల ఉపాధ్య క్షులు హనుమంతు, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రియాజ్, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి దాసరి చిన్నరాయుడు,యూత్ వింగ్ పట్టు అధ్యక్షుడు బోయ మనోజ్, కార్యదర్శులు మహాలింగా, రాఖీ,మహిళా విభాగం మండల అధ్యక్షురా లు సునీత, ఎస్ సి సెల్ పట్టణ, మండల అధ్యక్షులు మంగే నరేష్, రామాంజినేయు లు, ఉపాధ్యక్షులు రాశేఖర్,వార్డ్ ఇంచార్జ్ లు దర్గా నాయు డు,అంథోని, వైయస్సార్ ఆర్టీసీ మండల అధ్యక్షుడు నాగరాజ్,ఉపాధ్యక్షుడు రమేష్,ఎంపీటీసీ పరు శరామ్, సర్పంచ్ బొజ్జన్న,సురేంద్ర,బూత్ వింగ్ మండల అధ్యక్షు డు నాగిరెడ్డి, రైతు విభాగం మండల ఉపాధ్యక్షులు పెన్నాయా పార్టీ సీనియర్ నాయకులు నూర్ నిజామి, సోమిరెడ్డి, నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ మరియు రైతు విభాగం నాయకులు,వైస్సార్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతి ఉత్సవంలో అధికారుల అత్యుత్సాహం

## అడుగడుగునా ఇనుప బారికేడ్లు...భక్తుల ఇక్కట్లు

## గండాదీపమైనా,జ్యోతి తలపై ఉన్నా అగ్నిగుండం దాటేందుకు ఒక్కరికే అవకాశం





**బనగానపల్లె ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 23 :** బనగానపల్లె నియోజకవర్గ నందవరం గ్రామంలో చౌడమ్మదేవస్థానం చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా నందవరం ఉగాది జ్యోతి బ్రహ్మోత్సవాల్లో అధికారులు చూపిన అత్యుత్సాహసంతో అమ్మవారి దర్శనం కోసం భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆలయం వెలుపల, ఆలయ ప్రాంగణంలో ఎక్కడికక్కడ ఇనుప ఇనుప భారికేడ్లను ఏర్పాటు చేయడంతో భక్తులు ఇబ్బందులు వర్ణనాతీతం అని చెప్పవచ్చు. ఉగాది నుంచి ప్రారంభం అయ్యే ఈ జ్యోతి ఉత్సవాల్లో కేవలం జ్యోతుల ఊరేగింపు రోజున మాత్రమే పెద్ద సంఖ్యలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అదికూడా జ్యోతుల ఊరేగింపు సమయంలో ఉదయం 6 నుంచి 10 గంటల వరకు మాత్రమే! ఆ సమయంలో ఆలయ సిబ్బంది, అదనపు వలంటీర్ వ్యవస్థ ద్వారా,పోలీస్ సిబ్బంది ద్వారా సమస్య ఎదుర్కోవచ్చు. కానీ ఆలయ అధికారులు మాత్రం తాము భక్తుల రద్దీ భారాన్ని బారికేడ్లపై వేసి భక్తులకు ఇబ్బందులు పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. రూ.116 స్పెషల్ సాదారణ టికెట్ విక్రయాల పేరిట టికెట్ కౌంటర్లను బారికేడ్లకు అనుసంధానం చేస్తూ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో భక్తులు ఎక్కడి నుంచి వెళ్లాలో తెలియక తీవ్ర సతమతమయ్యారు. మరీ చోద్యం ఏమిటంటే అమ్మవారి దర్శనం తర్వాత బయటకు వచ్చిన భక్తులు నేరుగా వెళ్లే వీలు లేకుండా తిరుమల తరహాలో మెట్ల దారిని ఏర్పాటుచేసి భక్తులు పడమటి గోపురం వైపునుంచి బయటకు వెళ్లేలా వీలు కల్పించడంతో వృద్ధులు,మోకాళ్ళ నొప్పులు ఉన్నవాళ్లు ఆపసోపాలు పడుతూ బతుకుజీవుడా అనుకుంటూ బయటవచ్చి అధికారుల అత్యుత్సాహన్ని దుయ్యబట్టారు. ఇక జ్యోతుల ఊరేగింపు వెంట మొక్కుబడి ఉన్నవాళ్లు అగ్నిగుండంలో నడిచి వెళ్లాలన్న భక్తుల ఆశలకు కూడా అధికారులు గండికొట్టారు. గండాదీపమైనా, జ్యోతి తలపై ఉన్నా ఒక్కరికే అవకాశం ఇవ్వటంతో జ్యోతుల వెంట వచ్చిన భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఏది ఏమైనా ఈ ఏడాది ఉత్సవ ఏర్పాట్లు ఘనం- భక్తుల ఇక్కట్లు కనం అన్నరీతిలో అధికారులు ఉత్సవాలు నిర్వహించారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగాఈ ఏర్పాట్ల వలన భక్తులకు ఎదురయ్యే సమస్యల విషయమై ఉత్సవాలకు వేరే ప్రాంతాన్ని నుంచి వచ్చిన ప్రత్యేక అధికారిని అడుగగా మేము ఎక్కడా కాలు కదపకుండా ఏర్పాట్లు చేసారని భక్తుల సమస్యలు గాలికే అన్నట్లుగా జవాబిచ్చారు.

# సమాజంలో మంచి వ్యక్తిగా పేరొందిన సంపతరావు చిరస్మరణీయులు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.మార్చి 23.:** కల్మషం లేని మంచి మనిషిగా సమాజంలో మంచి వ్యక్తిగా పేరు పొందిన పిల్లి సంపతరావు తమను నమ్మి వచ్చిన వారిని ఆదరిస్తూ, ఆదుకుంటూ తమ కుటుంబ బాధ్యతలు చక్కగా నిర్వర్తించి దేవుని సన్నిధికి చేరిన పిల్లి సంపతరావు చిరస్మరణీయులని రెవరెండ్ జల్లి ఆనందరావు అన్నారు. పోడూరు మండలం వైసిపి నాయకులు పిల్లి నాగన్న తండ్రిగారైన సంపత రావు వారం రోజుల క్రితం గుండెపోటుకు గురయి కన్ను మూసారు..ఈ సందర్భంగా పాలకొల్లులో వారి నివాసం వద్ద సోమవారం జరిగిన ఆదరణ కూడికలో పలువురు పాస్టర్లు పాల్గొని తమ వాక్యాలు వినిపించారు. రెవరెండ్ జల్లి ఆనందరావు మాట్లాడుతూ పరిశుద్ధాత్మ గల వారిని దేవుని వాక్యాన్ని అనుసరించే వారికి సమాజంలో ఆదరింపబడతారని అన్నారు పాస్టర్ వీర్రాజు మాట్లాడుతూ అందరినీ ఆదరణ పొందిన పిల్లి సంపతరావు ఎటువంటి బాధ లేని సునాయాస మరణం పొందటం మంచిదే అయినా ఆయన లేని లోటు కుటుంబానికి తీరనిదేనని అన్నారు అన్నారు. పిల్లి నాగన్న మాట్లాడుతూ తమ తండ్రి దేవుని సన్నిధికి చేరటం ఊహించలేనిదన్నారు. దేవుని సంకల్పం దేవుని ఏర్పాటు కాదనలేమని అయితే తండ్రి స్థానం ఎప్పటికీ భర్తీ చెయ్యి లేనిదిగా మిగిలిపోతుందని అన్నారు. తన కుటుంబాన్ని ఆద రించి ఆదరణ కూడికకు వచ్చిన వారందరికీ ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. గుమ్మలూరు సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, పోతుమూడి రామచంద్రరావు పైడి ఏసు బాబు తరపట్ల మోహన్ రావు అతిధులు కోట జ్యోతి, ప్రసాద్, శాంతకుమారి, అక్షయ,, ఆశ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రహదారిపై ముమ్మరంగా గ్రావెల్ పనులు



**హోళగుంద, మార్చ్ 23, ప్రజా జ్యోతి న్యూస్–** హోళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో ఊరు దేవర సందర్భంగా గ్రామ రహదారికి గ్రావెల్ వేసి చదును చేశారు.ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు వీరేష్,బద్రి,గ్రామస్తులు మాట్లాడుతూ ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు గత కొంతకాలంగా అధ్వాన్నంగా తయారైన పెద్దహ్యాట గ్రామంలోని ప్రధాన దారుల్లో దేవర ఉత్సవాలకు రానున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ ఉపశమనంగా గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## – ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

## – ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. కష్ట కాలంలో ఆరోగ్య అవసరాలకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్న సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కును మండలం కింతలి గ్రామానికి చెందిన బెండి మోనిక ప్రియకు కూన ప్రమీల చేతుల మీదుగా రూ. 67,482 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.పార్టీలకు అతీతంగా కుల ,మత బేధాలు లేకుండా కూటమి ప్రభుత్వం పేద వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ఏ ఒక్కరూ వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడకూడని ఎమ్మెల్యే కూన రవికుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నాయకత్వంలో పేద ప్రజలకు వైద్య ఖర్చులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కింతలి గ్రామ ఎం.పి.టి.సి సభ్యులు కూటికుప్పల హనుమంతురావు , కింతలి గ్రామ మాజీ సర్పంచ్ ధవళ గణపతిరావు , కింతలి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో స్థిరమైన నాణ్యమైన పత్తి ఉత్పత్తికి దిశానిర్దేశం

-- భాగస్వామ్యుల వర్క్‌షాప్




**ఎమ్మిగనూరు మార్చ్ 23(ప్రజా జ్యోతి ):** మండలం పరిధిలో ని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం లో "స్థిరమైన నాణ్యమైన పత్తి ఉత్పత్తి కోసం అనుభవాల పంచుకోవడం మరియు భవిష్యత్ కార్యాచరణ" అనే అంశంపై భాగస్వామ్యుల వర్క్‌షాప్ కెవికె బనవాసి, మారి సంస్థ, నాబార్డ్ మరియు బెటర్ కాటన్ సంయుక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. వై.జి. ప్రసాద్ ఫార్మర్ డైరెక్టర్ సీఐసీఆర్ మాట్లాడుతూ, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పత్తి ఉత్పత్తి మారుతున్న ధోరణులు, సరఫరా గొలుసు సమస్యలు మరియు అవకాశాలను విశ్లేషిస్తూ, నాణ్యమైన పత్తి ఉత్పత్తి ద్వారానే గ్లోబల్ మార్కెట్‌లో పోటీ సాధ్యమని పేర్కొన్నారు. ముఖ్య అతిథి డా. జి. శివనారాయణ, విస్తరణ సంచాలకులు, ఆచార్య ఎన్ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్థిరమైన పత్తి ఉత్పత్తి కోసం అధిక సాంద్రత పద్ధతి, దగ్గరగా విత్తుకొనే పద్ధతి, సమగ్ర పోషక నిర్వహణ, సమగ్ర పురుగు నిర్వహణ వంటి సాంకేతికతల అమలు అవసరాన్ని నొక్కిచెప్పారు. రైతులు మట్టిపరీక్షలు, సమయానుకూల వ్యవసాయ చర్యలు, నీటి సమర్థ వినియోగం పాటించడం ద్వారా నాణ్యతతో కూడిన అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు.డా. ఎం. జాన్సన్ సహాయ పరిశోధన సంచాలకులు, నంద్యాల మాట్లాడుతూ, పరిశోధన ఆధారిత సాంకేతికతలను రైతులకు చేరవేయడం ద్వారా పత్తి ఉత్పత్తిలో గణనీయమైన మెరుగుదల సాధ్యమని తెలిపారు.డా. కె. రాఘవేంద్ర చౌదరి, కార్యక్రమ సమన్వయకర్త, కె.వికే బనవాసి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం అధికంగా ఉన్నప్పటికీ, వాతావరణ మార్పులు, అధిక ఖర్చులు, కీటకాలు మరియు రోగాల ప్రభావం వంటి సవాళ్లు రైతులను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో శాస్త్రీయ సాంకేతికతలు మరియు సమగ్ర పద్ధతులను అనుసరించడం ద్వారా నాణ్యతతో కూడిన అధిక దిగుబడులు సాధ్యమవుతా యని వివరించారు. ఎం. సుబ్బారెడ్డి డి డి ఎం, నాబార్డ్, మాట్లాడుతూ, రైతులకు ఆర్థిక సహకారం, సంస్థల మధ్య సమన్వయం, ప్రాజెక్టుల సమర్థ అమలు ద్వారా స్థిరమైన వ్యవసాయం బలోపేతం అవుతుందని వివరించారు.నిరాజ్ కుమార్ మాట్లాడుతూ, పత్తి ఉత్పత్తిలో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. శుభ్రమైన పికింగ్, సరైన గ్రేడింగ్, నిల్వ మరియు మార్కెటింగ్ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు మంచి ధరలు పొందగలరని సూచించారు. ఆర్. మురళి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మారి, మాట్లాడుతూ, పత్తి ఫైబర్ నాణ్యతను అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయం పెంపు కోసం నాణ్యత ఆధారిత ఉత్పత్తి, మార్కెట్ అనుసంధానం కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది. రైతులకు శిక్షణలు, ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్లు, సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మార్కెట్ అనుసంధానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు, ఏరువాక ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, విత్తన సంస్థల ప్రతినిధులు, రైతు ఉత్పత్తి ధార సంఘాలు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈరోజు మీవంతు రేపు అనేది మర్చిపోవద్దు..

తప్పుడు కేసులకు భయపడేదే లేదు

: వైఎస్సార్ సీపీ



**గోపవరం మార్చి 23 (ప్రజా జ్యోతి న్యూస్) :** తప్పుడు కేసులకు భయపడేది లేదు ఈరోజు మీ వంతు రేపు అనేది మర్చిపోవద్దు వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ ఆర్టీసీ చైర్మన్ ఏ. మల్లికార్జున రెడ్డి అన్నారుప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందిఎప్పుడో పాత కేసులను ఇప్పుడు వెలికి తీసి జైలుకు పంపించడం సరైన పద్ధతి కాదువైఎస్ ఆర్సిపి కార్యకర్తలపై ఇలాంటి కేసులు పెడితే భయపడతామని అనుకోవద్దుమాకు మరింత ఉత్సాహం పెరిగి మా పార్టీనిమా కార్యకర్తలు ను మీరు ఇబ్బంది పెడితే వారిని కాపాడుకోవడం మాకు తెలీదు అనుకున్నారా మా పార్టీకి మేము ఒక సైనికుల పనిచేయడమే కాదు, మా పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకోవడం మాకు బాగా తెలుసన్నరు.మమ్మల్ని ఇబ్బంది పెడుతూ ఉంటే ప్రజలు కళ్ళు మూసుకొని లే రు అన్ని చూస్తూ గమనిస్తూనే ఉన్నారు రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కు చివరిరోజులు అవుతాయి. అని గమనించుకోఅధికారులు కూడా తప్పుడు కేసులు పెట్టేటప్పుడు ఒకసారి ఆలోచించాలి. ఈరోజు సమయం అయిపోయిందనుకోవచ్చు కానీ రేపు ఒకటి అనేది ఉందనేది ప్రతి ఒక్క అధికారి గుర్తుపెట్టుకోవాలి.తప్పుడు కేసులు పెడితే అధికారులకు భయపడేది ఏమంటూ ఉండదు. న్యాయం గెలుస్తుంది ప్రతి ఒక్కరూ. నిర్దోషిగా బయటకు వస్తారు .ఇష్టానుసారంగా కేసులు పెట్టడం వల్ల కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు సాధిస్తుంది తప్ప.దానివల్ల ఏ కార్యకర్తకు గాని ఏ ఒక్కరికి గాని మేలు జరగదు.నష్టపోయిన ప్రతి కార్యకర్తకు భరోసా కల్పిస్తాం, వారికి మా అండదండలు అందించడమే కాకుండా ఆ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కూడా మరింత ప్రత్యేక శ్రద్ధ చూపి, మరింత ప్రోత్సాహం అందించి.ముందుకు తీసుకువెళ్తాం. గుర్తు పెట్టుకోండి. అని ఆయన అన్నారు.

# నాడు బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా సర్దార్ భగత్ సింగ్ పోరాటం

నేడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా AISF పోరాటం




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 23 :** AISF జిల్లా అధ్యక్షులు పి. ఎర్రిస్వామి సిపిఐ మండల కార్యదర్శి శివయ్య గారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు ఈరోజు బనగానపల్లె లో సిపిఐ కార్యాలయం లో AISF ఆధ్వర్యంలో భగత్ సింగ్ , రాజ్ గురు, సుకుదేవ్ దావర్ 95 వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందిఈ ఈ కార్యక్రమంలో AISF, CPI నాయకులు మాట్లాడుతూ దేశ సమైక్యతను దెబ్బతీసే ఏ మత విద్వేషాలను ఆయినా భారతీయులు ముక్త కంఠంతో ఖండించాలి:మా దేహం ముక్కలైనా... మత విద్వేశా ల నుండి ఈ దేశాన్ని కాపాడుకొంటాంభగత్ సింగ్ కేవలం స్వాతంత్ర సమరయోధుడు మాత్రమే కాదని దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆలోచించిన విప్లవకారి అసమాన తలపై గల మెత్తిన యువ నాయకుడు యువతకు ప్రశ్నించే ధైర్యం నేర్పిన ప్రేరణ ఆయన చెప్పింది ఒకటే అంచవేతను అంగీకరించడం కూడా నేరమే అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి సిపిఐ మల్ల సమితి సభ్యులు శివ నాగయ్య AITUC నాయకుల రవి ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్: బి.ఎస్.వి ప్రసాద్ :** ఈ రోజు పశ్చిమ గోదావరి జిల్లా బయలుదేరిన నూతనంగా నియమితులైన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ గారికి ప్రత్తిపాడు మురళిరాజు గెస్ట్ హౌస్ దగ్గర ఘన స్వాగతం పలికిన లిప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఱ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఱ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు కార్యక్రమంలో చిక్కాల రామారావు ,చోడవరం జడ్పీటీసీ దొండ రాంబాబు ,ప్రత్తిపాడు ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్ ,ముదునూరి సీతారామరాజు ,సర్పంచులు,ఎంపీటీసీలు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ లో ఉన్న ట్రాఫిక్ చలానా రుసుములు త్వరగతిన చెల్లించాలి

– లేనియెడల వాహనాలు సీజ్ చేయబడును

– ఎస్. ఐ సత్యన్నారాయణ



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ట్రాఫిక్ చలానాలు పెండింగ్ ఉన్నవారు త్వరితగతిన చలానాల రుసుము చెల్లించాలని స్థానిక ఎస్.ఐ సత్యనారాయణ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. రుసుము చెల్లించలేనియెడల వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహనాలపై గల ట్రాఫిక్ చలానాలను మీ సేవ ద్వారా గాని ఫోన్ పే ద్వారా గాని వాట్సాప్ మెసేజ్ ద్వారా గాని చెల్లించవచ్చునన్నారు. ఆన్లైన్ పేమెంట్ కూడా చేయవచ్చును కాబట్టి ఇంతవరకు పెండింగ్ ఉన్నటువంటి చలనాలు చెల్లించవలసిందిగా సూచించారు.అదేవిధంగా బహిరంగంగా ధూమపానం అనగా సిగరెట్ కాల్చడం వంటివి చేసినట్లయితే వారికి ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఇళ్లలో విలువైన బంగారం, వెండి వస్తువులు, డబ్బులు గానీ భద్రత గల ప్రదేశంలో పెట్టుకోవలెను అని తెలిపారు.ఇంటికి తలుపులు వేయకుండా తాళాలు వేయకుండా లేదా తాళాలు అక్కడే ఇంటి ముందర ఉంచడం వంటివి చేయవద్దు అని సూచించారు. బంగారు వెండి వస్తువులు డబ్బులు బ్యాంకుల్లో దాచుకోవలేనని , ముఖ్యంగా పల్లెలలో తలుపులు చేరవేసి వెళ్లిపోవడం వంటివి చేయవద్దు అన్నారు.అనుమానాస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తులు కనిపించినట్లయితే పోలీసువారికి సమాచారం అందజేయాలన్నారు. మహిళలు ఒంటరిగా వెళ్ళినప్పుడు బంగారు ఆభరణాలపైన తగు జాగ్రత్త వహించాలని , చైన్ స్నాచింగ్ లు ,మోసపూరితంగా వస్తువులు దొంగలించడం వంటి నేరాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ కూడా పై విషయాలను గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు.

# సమారిటన్ ఫర్ ది నేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి భవనాలు




**చింతూరు మార్చి 23 ప్రజా జ్యోతి :** ఆదివాసీ గ్రామాలలో, ఆదివాసీల అభివృద్ధే లక్ష్యంగా సమారిటన్స్ ఫర్ ది నేషన్ అనే స్వచ్ఛంద సంస్థ చింతూరు డివిజన్ లోని గ్రామాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంది. దానిలో భాగంగా, కుమ్మూరు గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా అంగన్వాడీ భవనం లేక పిల్లలు, అంగన్వాడీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందుకు పడుతున్నారని తెలుసుకుని, కుమ్మురు-2 సెంటర్ కు మరమ్మత్తులు, కుమ్మురు-1 సెంటర్ కు కొత్త భవనం నిర్మించి సోమవారం గ్రామస్థులకు అప్పగించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, సమారిటన్స్ సంస్థ ఫౌండర్ రామ్, ప్రోగ్రామ్ మేనేజర్ సంజయ్, పేగ పంచాయతీ సర్పంచ్ చంద్రయ్య పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి,మార్చి23,ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రమైన తాళ్లపూడిలో గల కరిబండి డిగ్రీ కళాశాల నందు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో 10 కంపెనీలు పాల్గొని అర్హులైన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ హామీ మేరకు యువతకు ఉద్యోగ అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పిస్తుందని ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే నియోజవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమలతో చర్చించి వాటిలో కూడా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కాబట్టి ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్,టిడిపి మండల అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉడతా వీరేంద్ర ,సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర , మాజీ ఎంపీపీ కొప్పాక కోట్నీస్ ,కూచిపూడి గణపతి , కళాశాల కరస్పాండెంట్ కరిబండి త్రినాధ స్వామి, కేదారేశ్వర్,అన్నమరెడ్డి రమణ , బిషప్ గెడ్డం విలియమ్స్ , రమేష్ , మైగాపుల సంపత్ రావు , కళాశాల సిబ్బంది మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేటితో ముగియనున్న జనసేన ఉద్యమి సభ్యత్వం నమోదు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 23 :** బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల మండలంలో జనసేన పార్టీ క్రియా శీలకంగా చేపట్టిన జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ జనసేన కార్యకర్తలకు అం డగా ఉంటుందని జనసేన నాయకులు భాస్కర్, దోడి యం గుర్రప్ప అన్నారు. బన గానపల్లి జనసేన పార్టీ నాయకులు భాస్కర్, దొడియం గురప్ప ఆధ్వర్యంలో బనగానపల్లి లోని పెట్రోల్ బంక్ కూడలిలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జనసేన ఉద్యమి సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాలని సంకల్పంతో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. సభ్యత్వం వల్ల పార్టీలో ప్రాధాన్యత తో పాటు క్షేత్రస్థాయి పార్టీ నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి అవకాశం కలుగుతుందని దానితోపాటు ప్రమాద బీమా వర్తిస్తుందని చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చందు,ప్రసాద్, మల్లికార్జున, సుధాకర్,రవికుమార్ పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమావేశం కాటసాని స్వగృహంలో



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యుతి మార్చి 23 :** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహం నందు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించిన జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ అధికార ప్రతినిధి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,రాష్ట్ర వైఎస్సార్సీపీ యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి.....బనగానపల్లె మండల యూత్ అధ్యక్షుడు తూర్పింటి శ్రీనివాస రెడ్డి,కోవెలకుంట్ల మండల వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షుడు సింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి,యూత్ లీడర్ ధనికొండ నాగేశ్వర్ రెడ్డి,వాణిజ్య విభాగం అధ్యక్షుడు గోపిరెడ్డి నాగేష్ రెడ్డి,మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు గున్నాల శేష జస్వంత్ రెడ్డి,అవుకు మండల యూత్ అధ్యక్షుడు మూరం నర్సిరెడ్డి,జనార్దన్ రెడ్డి,జాకీర్,రియాజ్,కిషోర్ మాట్లాడుతుఉగాది రోజున జాబ్ క్యాలండర్ అంటూ నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం.దగా చేసిందన్నారునిరుద్యోగులకు నిలువునా మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం.....రెండేళ్ల కాలంలో పబ్లిసిటీ తప్ప...చేసింది ఏమి లేదు....ఉద్యోగాల కోసం ఆకలి మంటలతో ఎదురు చూస్తున్న ఆంధ్ర నిరుద్యోగులు.....సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి బాబు గారు అనినిలదీస్తూన్నారువాలంటీర్లు కు 10,000 వేలు ఇస్తామన్న బాబు....వాలంటీర్లకు 10,000 వేలు వివలేదు18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతికి నెలకు 1500 వందలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వంఏపీ యువత కోసం....వైఎస్సార్సీపీ పార్టీ తరుపున పోరాటాలు సాగిస్తాం. వారు.పేర్కొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా పదవ తరగతి గణితం పరీక్ష



**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 23 :** ఈరోజు మెలియాపుట్టి మండలం లో గల ఐదు పరీక్ష కేంద్రాల్లో గణితం పరీక్ష సజావుగా నిర్వహించడం జరిగిందని ఎంఈఓ ఎస్.దేవేంద్ర రావు తెలిపారు. ఈరోజు జరిగిన గణితం పరీక్షకు సంబంధించి 976 మంది విద్యార్థులకు 973 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలియజేశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

# కూనవరం పీహెచ్‌సీలో నూతన ల్యాబ్ పరికరాల ప్రారంభం

**దాతల సహకారంతో మెరుగైన వైద్య సేవలకు అడుగు**

**త్వరలో అన్ని ల్యాబ్ టెస్టులు అందుబాటులోకి**



**కూనవరం, మార్చి 23 (ప్రజాజ్యోతి):** కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో డాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో సోమవారం నూతన ల్యాబ్ పరికరాలు, సదుపాయాలు ప్రారంభించబడినాయి. "సమ్మ టేరియన్ ఫర్ ద నేషన్" సంస్థ ఆధ్వర్యంలో, హ్యుందాయ్ సంస్థ సహకారంతో అందించిన ల్యాబ్ ఎక్విప్మెంట్‌ను గౌరవ గ్రామ పెద్దల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత యాలం రామకృష్ణ అందించిన ఎయిర్ కండిషనర్‌ను కూడా వినియోగంలోకి తీసుకువచ్చారు. అలాగే మైక్రోసాఫ్ట్ గో సంస్థ పాత భవనానికి రంగులు వేయించి పీహెచ్‌సీ వాతావరణాన్నిెరుగుపరిచారు.కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పీహెచ్‌సీలో డాక్టర్ మరియు సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ పరికరాలతో త్వరలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ల్యాబ్ పరికరాలు, ఎయిర్ కండిషనర్ అందించిన దాత యాలం రామకృష్ణతో పాటు ఎన్జీవో రాము గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి భాస్కర్, ఆవుల మరియాదాస్, పోడియం అప్పారావు, సూర్య చంద్రరావు, చెలికాని ఉమా, సూర్య ప్రకాశ్, సోమక సత్యనారాయణ, దీకొండ గంగాధర్, లంబు వాసు, బండారు శివయ్య, కోట బాబురావు, సత్యనారాయణ తదితరులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు!..

**సర్పంచ్ పులి సంతోష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,మార్చి23(ప్రజాజ్యోతి):** శ్రీసీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పారిశుధ్య కార్యక్రమాలు అత్యంతవేగంగా నిర్వహించేవిధంగా చర్యలు కుంటామని శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,వివరించారు.సోమవారం శ్రీరామగిరి గ్రామంలో మార్చి 27 న జరిగే శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని స్తానికగ్రామ పంచాయతీపాలక మండలినేతృ త్వంలో కార్యదర్శి రవితేజ,పర్యవేక్షణలో గ్రామంలో పారిశుధ్యపనులు చేపట్టారు. సీతంపేట నుండి శ్రీరామగిరి,మధ్యరోడ్డులో ఉన్న పొదలు,ముళ్ల చెట్లు,తొలాగించారు అన్నదానం ప్రాంతంలో బ్లేడ్ ట్రాక్టర్ తో శు భ్రంచేయించారు వాహనాలు నిలిపేప్రదేశం గోదావరి స్నాన ఘట్టాలతదితరపనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.కళ్యాణానికి సంబంధించి చలవ పందిళ్లు దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,దగ్గరుండి చేయిస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్,ఉపసర్పంచ్,కోడిసెల దుర్గారావు,వార్డు సభ్యులు పర్యవేక్షణలో కార్యదర్శి దగ్గర ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారు.భక్తులు భారీగా వచ్చే అవకాశంఉన్నందున అన్నీ ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామనివివరించారు.

# ఉచిత నేత్ర శిబిరానికి విశేష స్పందన



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో జెమ్స్ హాస్పిటల్ రాజోలు సౌజన్యంతో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామానికి చెందిన సుమారు 50 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా , 9 మందికి ఆపరేషన్ కొరకు రాగోలు ఆసుపత్రికి తరలించాడు. ఈ కార్యక్రమంలో కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆప్తాల్మిక్ ఆఫీసర్ బి రామచంద్ర రావు , జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఈశ్వర రవి ,పద్మావతి ,శేఖర్ పాల్గొన్నారు.

# పరిమితికి మించి లారీలలో ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

**. ఎంవిఐ కె.వి శివప్రసాద్**



**తాళ్లపూడి, మార్చి23,ప్రజాజ్యోతి న్యూస్ :** పరిమితికి మించి లారీలలో ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొవ్వూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.వి. శివప్రసాద్ హెచ్చరించారు. సోమవారం తాళ్లపూడిలో మండలంలో పలు లారీలను ఆకస్మిక తనిఖీని నిర్వహించారు . దీనిలో భాగంగా పలు వాహనాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసు కను సరఫరా చేసే ప్రతి లారీపై టార్పాలిన్ ను కప్పాలన్నారు ప్రతి లారీ ఫిట్నెస్, సీబుక్ ,ఇన్సూరెన్స్, పర్మిట్, పొల్యూషన్, డ్రైవర్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలి అని అన్నారు. అలాగే ఓవర్ స్పీడ్ తో వెళ్లినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.ఎల్ .ప్రవీణ , సిబ్బంది ఉన్నారు

# రేపల్లె పీజీఆర్ఎస్‌కు 238 అర్జీలు

**-- ప్రజల వద్దకే పరిపాలన: కలెక్టర్ వినోద్ కుమార్**



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజల సమస్యలను నేరుగా వారి వద్దకే వెళ్లి పరిష్కరించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రేపల్లె మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్వో జి. గంగధర్ గౌడ్‌తో కలిసి కలెక్టర్ స్వయంగా విని అర్జీలను స్వీకరించారు. మొత్తం 238 అర్జీలు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్‌కు దూర ప్రాంతాల ప్రజలు రావడంలో ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ఇప్పుడు ప్రతి వారం ఒక రెవెన్యూ డివిజన్ లేదా నియోజక వర్గ కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలు అధికంగా ఉన్న మండలాల్లో ప్రత్యేకంగా పీజీఆర్ఎస్ నిర్వహించి ప్రజలకు సౌలభ్యం కల్పిస్తున్నామని చెప్పారు. పత్తిపాటి సీతారామ యోగిని, పాలాటి రాజ్యలక్ష్మి స్మారక కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో వచ్చిన అన్ని అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక నెలలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాల ద్వారా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.గతంలో పీజీఆర్ ఎస్‌లో అందిన అర్జీలను 24 గంటలు, 48 గంటల్లో పరిష్కరించాల్సినవిగా వర్గీకరించి వేగంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జునరావు, డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, సీపీఓ ఏ.ఎస్. రాజు, డ్వామా, డీఆర్‌డీఏ, మేప్మా, ఐసీడిఎస్, గృహనిర్మాణ సంస్థలకు చెందిన పీడీలు విజయలక్ష్మి, సింగయ్య, పాల్, రాధామాధవి, వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ, డీసీహెచ్ఎస్ పద్మావతి, డీటీసీ పరందామరెడ్డి, జీఎం డీఐసీ రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డీపీఓ ఎల్. ప్రభాకర్ రావు, డీఈఓ శ్రీనివాస్, బీసీ మరియు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీలా, అబ్బులు, డీఎల్‌డీఓ విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విప్లవ జ్యోతి ఆరలేదు భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన నవీన్ మాదిగ రాజేష్



**పరిగి : ప్రజా జ్యోతి న్యూస్: మార్చి 23: శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి:** భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అజరామరమైన పేర్లు భగత్ సింగ్ శివరాం రాజగురువు సుఖదేవ్ థాపర్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం పరిగి మండలం శాసనకోట గ్రామంలో నవీన్ మాదిగ రాజేష్ మాదిగ నాసిర్ భగత్ సింగ్ చిత్రపటానికి గులాబీ పూలమాల వేసి గౌరవ నివాళులు సమర్పించారు నవీన్ మాదిగ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశభక్తి, ధైర్యం త్యాగస్ఫూర్తికి ప్రతీకలైన ఈ మహనీయులుకేవలం పూలమాలలతో ముగియని ఈ కార్యక్రమ ఆయన ఆలోచనలు త్యాగం ధైర్యం గురించి హృదయాలను కదిలించే ప్రసంగాలతో సాగింది జీవితం చిన్నదే అయినా దేశం కోసం చేసిన త్యాగం చిరస్థాయిగా నిలుస్తుంది అనే సందేశం ప్రతి ఒక్కరి మనసులో ముద్ర వేసింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి యువ వయస్సులోనే దేశస్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగం కేవలం చరిత్రలో ఒక ఘట్టం మాత్రమే కాదు నేటి యువతకు మార్గదర్శకం అలాగే ఈ మహనీయులకు తగిన గౌరవం ఇంకా పూర్తిగా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యంగా భగత్ సింగ్ కు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇది ఒక వ్యక్తికి గౌరవం ఇవ్వడమే కాకుండా దేశభక్తి విలువలను మరింత బలపరుస్తుందని తెలిపారు అలాగే భగత్ సింగ్ జయంతి వర్ధంతిని ప్రభుత్వ స్థాయిలో అధికారికంగా నిర్వహించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ మహనీయుల జ్ఞాపకార్థం కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి త్యాగస్ఫూర్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారుఇంకా విద్యా వ్యవస్థలో కూడా మార్పులు అవసరమని ఆయన సూచించారు రాజేష్ మాట్లాడుతూ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా దేశ చరిత్ర స్వాతంత్ర్య పోరాటం గురించి అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారుఅదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో స్థిరత్వం, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు చివరిగా ఈ మహనీయుల ఆశయాలను కొనసాగించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని వారి త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా ఆ మార్గంలో నడవడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నిఖిల్ మహేష్ నవీన్ మూర్తి యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉత్కంఠభరితంగా సాగిన కబడ్డీ పోటీలు..

**విజేతగా నిలిచిన వందవాగలి జట్టు.....!**



**హొళగుంద, మార్చ్ 23,ప్రజా జ్యోతి న్యూస్ – :** హొళగుంద మండలంలోనీ పెద్దహ్యాట గ్రామంలో గ్రామ దేవర సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తి నిండుగా జరిగింది. గ్రామ యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను అద్భుతంగా నిర్వహించడం అభినందనీయమైంది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో వందవాగలి విజేతగా నిలిచి విన్నర్ కప్ అందుకుంది.విన్నర్ కప్‌తో పాటు ?20,000 నగదు బహుమతిని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్, తనయుడు, యువనాయకుడు లక్ష్మీనారాయణ గౌడ్ అందజేశారు.పోటీల్లో చివరి వరకు ఉత్కంఠభరితంగా పోరాడిన కె ఎం టి టీమ్ రన్నర్‌గా నిలిచి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది.2వ బహుమతి రన్నర్ కప్ తోపాటు రూ.15,000 బహుమతిని ఎన్ సీ శివప్రకాష్ (లెజెండ్)అందజేశారు.ఉత్సాహంగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచిన పెద్దహ్యాట టీమ్ కు రూ.10,000 నగదు బహుమతిని చిన్నహ్యాట మంజునాథ్ అందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామానికి మంచి పేరు తీసుకురావడంలో యువత ముందుండాలని ఆకాంక్షించారు.పెద్ద హ్యాట దేవర పురస్కరించుకుని ఇంత గొప్ప స్థాయిలో కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎఫ్రాయిము ట్రస్ట్ ద్వారా స్కూల్ విద్యార్థులకు భోజనం ప్లేట్లు పంపిణీ



**తాళ్లపూడి, మార్చి23, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు 200 స్టీల్ భోజన ప్లేట్లను స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన ఎఫ్రాయిం చారిటబుల్ గ్లోబల్ ట్రస్ట్ ఆర్చ్ బిషప్ డాక్టర్ రెవ. గెడ్డం విలియమ్స్, బిషప్ డాక్టర్ మనష్షే (నాని) ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎఫ్రాయిం చారిటబుల్ ట్రస్ట్ అధినేత గత కొద్ది నెలలుగా ఆంధ్ర ప్రదేశ్ లో అనేకమందికి ఆర్థికంగా ఎంతో చేయూతనిచ్చారని అన్నారు. రానున్న రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. దాతలకు స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, కైగాల శ్రీనివాస్, నామన పరమేశ్వరరావు, సిద్దా దుర్గాప్రసాద్, చిలక శ్రీనివాస్, ఉడతా వీరేంద్ర, అనపర్తి ప్రసాద్, పోతుల గాంధీ, కూచిపూడి గణపతి, కాకర్ల సత్యేంద్ర, నామా నరేంద్ర కుమార్, కందుల నాగు, నీరుకొండ రమేష్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు

# 40 లక్షల వ్యయంతో రోడ్ల నిర్మాణం ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, మార్చి 23, ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రమైన తాళ్లపూడి రోడ్లకు మహర్దశ పలు కార్యక్రమాలపై మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే యువ ప్రెస్ టీం సభ్యులతో మాట్లాడుతూ తాళ్లపూడి ఆంధ్ర బ్యాంకు వీధిలో గల కరిబండి కాలేజీ వరకు 40 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్డబ్ల్యూఎస్ నిధులతో డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, తద్వారా డ్రైనేజీల నిర్మాణం కొంత జాప్యం జరిగిందని ఈ నేపథ్యంలోనే డ్రైనేజీలు పలుచోట్ల నిర్మించాల్సి ఉందని త్వరలోనే ఇతర గ్రాంట్లు ద్వారా నిధులు మంజూరు చేసి డ్రైనేజీలను పూర్తి స్థాయిలో నిర్మిస్తామని అన్నారు. అదేవిధంగా రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు

# మహిళా ఫిర్యాదులపై రాజీ లేదు

- బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్ స్పష్టం
- పీజీఆర్ఎస్ అర్జీలపై కఠిన నిఘా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు
- జిల్లావ్యాప్తంగా వచ్చిన 35 అర్జీల స్వీకరణ
- కుటుంబ వివాదాలు, అత్తారింటి వేధింపులు, భూ–ఆస్తి సమస్యలు ప్రధానంగా
-మహిళా ఫిర్యాదులకు టాప్ ప్రాధాన్యం
- కౌన్సిలింగ్ తర్వాత కూడా పరిష్కారం కాకపోతే కేసులు నమోదు
-ప్రతి అర్జీపై ప్రోగ్రెస్ రిపోర్ట్ తప్పనిసరి



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, పోలీస్ అధికారులకు క్లియర్ అల్టిమేటం జారీ చేశారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను అత్యవసరంగా పరిష్కరించాలంటూ, అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ప్రతి అంశాన్ని చట్టపరంగా విచారించి వేగంగా పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ముఖ్యంగా కుటుంబ వివాదాల్లో ఇరుపక్షాలకు కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేయాలని సూచించారు. అయితే సమస్యలు పరిష్కారం కాకపోతే ఆలస్యం చేయకుండా సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులతో టెలిఫోన్ ద్వారా నేరుగా మాట్లాడిన ఎస్పీ, పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీపై కచ్చితమైన సమయపాలనతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిపై నివేదికలను జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్పీ, ప్రజల సమస్యల పరిష్కారం పోలీసుల ప్రధాన బాధ్యత అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఎస్ఐ లక్ష్మీరాజ్యం సహా ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాతకోట గ్రామ రహదారి నిర్మాణం పై మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి నిర్లక్ష్యంపై టి.డి.పి బి.జె.పి నాయకులు తీవ్ర ఆరోపణ.



**అనంతగిరి మండలం. మార్చి 23. ప్రజా జ్యోతి :**న్యూస్.రిపోర్టర్ శంకర్. గిరిజన గ్రామాలకు రహదారుల నిర్మాణమే కూటమి ప్రభుత్వం ముఖ్య లక్ష్మని ప్రభుత్వం ఒకపక్క ప్రచారం చేస్తుంటే మరోపక్క స్థానిక మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి అభివృద్ధిని నీరు కారుస్తున్నారనేఆరోపణ తీవ్రంగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి అనంతగిరి నుండి మొదలుకొని మాలింగ వలస.పాతకోట. రేగం. నందిగుమ్మి. మద్దిగరువు. తేనెపుట్ .తలారిపాడు మొదలగు గిరిజన గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణాల కొరకు లక్షలాది రూపాయలు నిధులు ప్రభుత్వం కేటాయించిన నేటికీ పాతకోట గ్రామ రహదారి నిర్మాణం పూర్తి కాలేదని మండల బి.జె.పి నాయకుడు సింహాద్రి. తెలుగుదేశం పార్టీ నాయకులు అర్జున్. రంజిత్ బద్నాయిని ధర్మ. పాంగి కొండప్ప తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తూ. రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పనులు ప్రారంభించారని కూటమి ప్రభుత్వం ఏర్పడి 22. నెలలు గడుస్తున్న గిరిజన గ్రామాలకు రహదారుల మోక్షం కలగకపోవడం విచారకరమని నాయకులు అన్నారు. ముఖ్యంగా అనంతగిరి మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి గణేష్ పర్యవేక్షణ రహదారిపై లేదని రహదారి నిధులు వివరాలు కోరిన అధికారి వద్ద తగిన సమాచారం లేకపోవడం విచారకరమని ఇటువంటి అధికారి మండలానికి దొరకడం గిరిజన ప్రజల దౌర్భాగ్యం అని అధికారి నిర్లక్ష్యం కారణంగా రహదారులనిర్మాణపు పనులు పూర్తి కావడం లేదనేఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని.నాయకులు సింహాద్రి అర్జున్. ధర్మ.కొండప్పలు తీవ్రగా ఆరోపించారు. ఇంజనీరింగ్ అధికారి పనితీరుపైప్రజా స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. రహదారి కి మధ్యలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా విడిచిపెట్టారని వాహనాలు వెళ్ళటానికి గాని. ప్రజలు నడవడానికి వీలు లేని పరిస్థితి ఏర్పడిందని ఇంతటి ఘోరమైన పరిస్థితి పైన తెలిపిన గిరిజన గ్రామాల ప్రజలకు రావడం దురదృష్టకరమని వాక్యానించారు. ఇందుకు ని రసనగా పాడేరు ఐ.టీ.డీ.ఏ కార్యాలయం వద్ద తొమ్మిది గ్రామాల ప్రజలు ధర్నా కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు నాయకులు వెల్లడించారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిలిచలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది







**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:**ఏర్పాటు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పామిడి పట్టణంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జఎజ). లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ (జ×) శివ శంకర్ నాయక్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రోకియా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ---- లయన్స్ క్లబ్ సభ్యులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కొత్త కుండల లో మంచి నీటి వలన నీరు చల్లగా ఉండి ఆరోగ్యం చేకూరుతుంది అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్. డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డ. ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి జిల్లా చైర్పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ వడదెబ్బ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు నివారణ చర్యలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్. ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు కోశాధికారి డి షేక్షావలి జిల్లా చైర్ పర్సన్స్ పీసే జయరాం రావు డాక్టర్ మురళీకృష్ణ. డాక్టర్ శాంతి ప్రియ ఉప కార్యదర్శి ముండే షేక్షావలి డైరెక్టర్స్. పత్రా నరేష్. పురుషోత్తం మధు గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది. పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పథకం రైతులకు పెట్టుబడి సాయం కూటమి ప్రభుత్వానికి సాధ్యం- మండల కన్వీనర్ కాశీం వలి.



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కేంద్రం మరియు మాచాపురం గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ యోజన పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం గురించి రైతులకు తెలియజేస్తూ మొదటి విడతగా 7000 రెండో విడతగా 7000 మూడో విడత కింద 6000 మొత్తం కలిసి 20000 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని మజి జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి, మండల కన్వీనర్ ఖాసిం వలి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు లకు మేలు చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అదేవిధంగా మండలంలో 12,739 మంది రైతులకు గాను ఏడు కోట్ల 32 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినది. రైతులకు మేలు చేసిన ప్రభుత్వానికి దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ గారికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కి అదేవిధంగా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా.

అక్రమ రహదారి నిర్మాణం పై అనంతగిరి ఎమ్మార్వో కు నేరేడువలస గ్రామస్తులు ఫిర్యాదు.



**అనంతగిరి మండలం. మార్చి 23. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. భీం పోలు గ్రామపంచాయతీ పరిధి నేరేడు వలస గ్రామస్తులు లక్ష్మణరావు.మాదల సింహాద్రి తదితరులు సోమవారం నాడు అనంతగిరి మండల రెవెన్యూ అధికారి కలిసి ప్రభుత్వ భూమి కబ్జా. అక్రమ రహదారి నిర్మాణం గూర్చి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు సోమవారము నాడు అనంతగిరిలో విలేకరులను కలిసి చౌదరి అనే వ్యాపారి అక్రమాలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ను కోరినట్లు తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం.



**ఎమ్మిగనూరు మార్చ్ 23(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కలుగోట్ల గ్రామం పరిధిలో మహాలక్ష్మి జిన్నింగ్ మిల్ ఎదురుగా ఉన్న ఎర్రకోట గ్రామానికి చెందిన బోయ రాముడు మొక్కజొన్న పొలంలో గుర్తుతెలియని మగ వ్యక్తిని గత రెండు రోజుల కిందట అనుమానాస్పదంగా కాల్చినట్లు, అతని వయసు 25 నుండి 30 సంవత్సరాల ఉండును ఎత్తు సుమారు ఆరడుగులు కుడి చేతికి ఉంగరపు వేలికి ఉంగరం కలదు. వ్యక్తిని గుర్తుపట్టిన వారు సుమారు మూడు నాలుగు రోజుల నుంచి ఎవరైనా కనబడని వ్యక్తి ఉన్న వెంటనే ఎమ్మిగనూరు రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి భార్గవి తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులు శ్రీ పెరుమళ్ళ జీవానంద రెడ్డి జన్మదినం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:**సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...రాయలసీమ కరువు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సంకల్పంతో ముందుకు సాగుతూ, ప్రజాసేవకై అంకితభావంతో కృషి చేస్తున్న గొప్ప నాయకుడు పెరుమళ్ళ జీవానంద రెడ్డి . వేలాది మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో విశేష పాత్ర పోషిస్తున్నారు. ఈ ప్రాంతంలో విద్య, ఉపాధి అవకాశాల లేమితో యువత తప్పుదారులు పట్టే పరిస్థితిని మార్చేందుకు "వాలి గ్రీన్ గార్మెంట్స్" సంస్థను స్థాపించి, వేలాది మంది యువతీ యువకులకు ఉపాధి కల్పించిన ఆదర్శ నాయకుడిగా నిలిచారు.అలాంటి మహానుభావుడైన శ్రీ పెరుమళ్ళ జీవానంద రెడ్డి ముక్కోటి దేవతల ఆశీర్వాదంతో మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ సందర్భంగా రేపు, 24-03-2026 మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు "వాలి గ్రీన్ గార్మెంట్స్" ప్రాంగణంలో నిర్వహించబడే గెట్ టుగెదర్ కార్యక్రమానికి స్నేహితులు, బంధువులు, ప్రజలు అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

ఇట్లు సాకే గోవిందు,, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

## సీఎం సహాయ నిధి పేదలకువరం

జనసేన పార్టీ ఆళ్లగడ్డ ఇన్ చార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి




**ఆళ్లగడ్డ ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 23** జ.మదుసుదన్ రెడ్డి

ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆళ్లగడ్డ మండలం, ఎస్. లింగందిన్నె గ్రామానికి చెందిన ఇరిగెల కుటుంబ వీరాభిమాని దూదేకుల దస్తగిరి భాష కుమారుడు దూదేకుల సుభాన్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురయ్యారు. ఆపరేషన్ నిమిత్తం భారీగా ఖర్చవుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్న తరుణంలో, ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఇరిగెల సోదరులు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి శబరి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కోసం దరఖాస్తు చేయించారు.ఎంపీ శబరి ప్రత్యేక చొరవ తీసుకుని, బాధితుడి ఆర్థిక పరిస్థితిని వివరించడంతో ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. తద్వారా సుభాన్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కలిగింది. తమ కష్టకాలంలో అండగా నిలిచి, వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించిన ఎంపీ శబరి కి మరియు ఇరిగెల సోదరులకు దూదేకుల దస్తగిరి భాష కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తప్పుడు కేసులకు భయపడేదే లేదు



**గోపవరం మార్చి 23 (ప్రజా జ్యోతి న్యూస్):** తప్పుడు కేసులకు భయపడేది లేదు ఈరోజు మీ వంతు రేపు అనేది మర్చిపోవద్దు వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగిక్యూటివ్ మెంబర్, మాజీ ఆర్టీసీ చైర్మన్ ఏ. మల్లికార్జున రెడ్డి అన్నారుప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది ఎప్పుడో పాత కేసులను ఇప్పుడు వెలికి తీసి జైలుకు పంపించడం సరైన పద్ధతి కాదువైఎస్ఆర్సిపి కార్యకర్తలపై ఇలాంటి కేసులు పెడితే భయపడతామని అనుకోవద్దుమాకు మరింత ఉత్సాహం పెరిగి మా పార్టీనిమా కార్యకర్తలు ను మీరు ఇబ్బంది పెడితే వారిని కాపాడుకోవడం మాకు తెలీదు అనుకున్నారా మా పార్టీకి మేము ఒక సైనికుల పనిచేయడమే కాదు, మా పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకోవడం మాకు బాగా తెలుసన్నరు.మమ్మల్ని ఇబ్బంది పెడతూ ఉంటే ప్రజలు కళ్ళు మూసుకొని లే రు అన్ని చూస్తూ గమనిస్తూనే ఉన్నారు రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కు చివరిరోజులు అవుతాయి. గమనించుకోఅధికారులు కూడా తప్పుడు కేసులు పెట్టేటప్పుడు ఒకసారి ఆలోచించాలి. ఈరోజు సమయం అయిపోయిందనుకోవచ్చు కానీ రేపు ఒకటి అనేది ఉందనేది ప్రతి ఒక్క అధికారి గుర్తుపెట్టుకోవాలి. తప్పుడు కేసులు పెడితే అధికారులకు భయపడేది ఏమంటూ ఉండదు. న్యాయం గెలుస్తుంది ప్రతి ఒక్కరూ. నిర్దోషిగా బయటకు వస్తారు .ఇష్టానుసారంగా కేసులు పెట్టడం వల్ల కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు సాధిస్తుంది తప్ప.దానివల్ల ఏ కార్యకర్తకు గాని ఏ ఒక్కరికి గాని మేలు జరగదు.నష్టపోయిన ప్రతి కార్యకర్తకు భరోసా కల్పిస్తాం, వారికి మా అండదండలు అందించడమే కాకుండా ఆ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కూడా మరింత ప్రత్యేక శ్రద్ధ చూపి, మరింత ప్రోత్సాహం అందించి.ముందుకు తీసుకువెళ్తాం.గుర్తుపెట్టుకోండి. అని ఆయన అన్నారు.

# గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలందరిపైన ఎల్లవేళలా ఉండాలి

- చెవిటమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ,రాష్ట్ర పి .యూ.సి చైర్మెన్ కూన రవికుమార్



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని అక్కివలస, మెట్టక్కివలస వార్డుల గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందిన చెవిటమ్మ తల్లి ఆలయాన్ని ఆమదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు కోరుకున్నారు.ఆలయాన్ని సందర్శించిన అనంతరం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయానికి వెళ్లే మార్గంలో సీసీ రహదారి నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన చేపట్టారు. ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.భక్తులు ఆలయానికి సులభంగా చేరుకునేలా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సీసీ రహదారి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తరువాత గ్రామ ప్రజలు , భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# నిషేధిత భూముల నుంచి అర్హులకు విముక్తి



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో 22ఏ నిషేధిత భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు ముమ్మరం చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. అర్హులైన భూమి యజమానులకు న్యాయం చేయడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఈ అంశంపై సమగ్రంగా చర్చించారు. గత ఏడాది నుంచి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతగా తీసుకుని దశలవారీగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన వందలాది వినతుల్లో గణనీయమైన వాటిని పరిశీలించి, అర్హత కలిగిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు వెల్లడించారు. భూముల పరిశీలనలో ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇ-భూమి, వెబ్‌ల్యాండ్ వంటి వ్యవస్థల ద్వారా రికార్డులను సమగ్రంగా పరిశీలించి స్పష్టతతో నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి కేసును జిల్లా స్థాయి కమిటీ సవివరంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటోందన్నారు.గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా ప్రత్యేక దృష్టితో పరిష్కరిస్తున్నామని, ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం కమిటీ సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.అధికారులు తమ విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని ఆదేశించారు.కొల్లూరు, యద్దనపూడి, చిన్నగంజాం, మార్టూరు, కారంచేడు, కర్లపాలెం, చెరుకుపల్లి, పర్చూరు, చుండూరు, భట్టిప్రోలు మండలాల్లో ఉన్న భూమి సమస్యలను సమావేశంలో సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, తహసిల్దార్లు,

# విలేజ్ మార్కెట్ అభివృద్ధికి 17 లక్షల 50 వేల రు నిధులు విడుదల- మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్



**నందవరం మార్చ్ 23(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో విలేజ్ మార్కెట్ అభివృద్ధికి 17 లక్షల 50 వేల రూపాయలు నిధులు విడుదల అయినట్లు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ అన్నారు.నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, నాబార్డ్ దామోదర్ రెడ్డి సోమవారం మాధవరావు దేశయ్ తో కలసి విలేజ్ మార్కెట్ ను సందర్శించారు. నాబార్డ్ అధికారులు విలేజ్ మార్కెట్ ను పరిశీలించి,నిర్మాణానికి కొలతలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాధవరావు దేశాయ్ మాట్లాడారు.గతంలో టిడిపి హయంలో గ్రామ అభివృద్ధి కొరకు విలేజ్ మార్కెట్ నిర్మాణాన్నిచేపట్టామన్నారు.నిర్మాణం చివరి దశలో ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విలేజ్ మార్కెట్ నిర్మాణాన్ని గాలికి వదిలేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని చాలా సందర్భాలలో నేను వారి దృష్టికి తీసుకువెళ్లిన తమకేమీ పట్టినట్లు వ్యవరించారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తరువాత దాని నిర్మాణానికై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.ఆయన స్పందించి కూటమి అధినేతలతో నిధులు మంజూరు చేయించారన్నారు.వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మండలంలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు.ఆయన సహకారంతో నిర్వీర్యమైన చిల్డ్రన్ పార్క్ కూడా అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి చేసిన కృషిపై మాధవరావు దేశయ్ ను గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఆయన అధికారంలో ఉన్నప్పుడు విలేజ్ మార్కెట్ కు విశేషంగా కృషి చేశారన్నారు. చివరి దశలో నిలిచిన నిర్మాణాన్ని పూర్తి కావడానికి ఆయన శ్రమించారని ప్రజలు తెలిపారు.మార్కెట్ నిర్మాణానికి కదలికలు రావడంతో కూరగాయల వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు.రోడ్ల పైన కూరగాయలను అమ్ముతూ ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఎట్టకేలకు మాధవరావుదేశయ్ చొరవతో మార్కెట్ కళ నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి,వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల అభ్యున్నతే కూటమి లక్ష్యం

- ఏ ఒక్కరూ వైద్య చికిత్స నిమిత్తం ఇబ్బంది పడకూడదు
- అదే దిశగా కూటమి ప్రభుత్వ చర్యలు
- ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్::** పేద ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి , పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలం తోలాపి గ్రామంలో దుంపల దాలినాయుడికి రూ. 36 వేల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును కూన ప్రమీల చేతుల.మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె వ మాట్లాడుతూ ఆపద సమయంలో అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేద ప్రజలకు సి.ఎం.ఆర్.ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలను నిలబెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.పొందూరు మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న 18 మందికి సుమారు 35 లక్షలకు పైగా ఆర్థిక చేయూత అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు , మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ,నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాబాలు నిర్ణీత సమయంలో మూసివేయాలి

- రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలకు అనుమతి లేదు
- అనవసరంగా రాత్రి వేళల్లో సంచరించరాదు
- డీఎస్పీ వివేకానంద.



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం దృష్ట్యా,రాత్రి వేళల్లో అనవసర గుంపులు, అశాంతి పరిస్థితులు , నేరాలకు దారితీసే అవకాశాలను నివారించేందుకు ధాబాల నిర్వహణపై శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ సి.హెచ్ వివేకానంద సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు.శ్రీకాకుళం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని ధాబాల యజమానులు ప్రతిరోజూ రాత్రి 11:00 గంటల లోపు తమ ధాబాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు.అనుమతి లేకుండా రాత్రి ఆలస్యంగా ధాబాలను నిర్వహించడం, కస్టమర్లను అనుమతించడం చట్టపరమైన చర్యలకు గురికావచ్చు అని తెలిపారు.రాత్రి 11 గంటల తర్వాత టిఫిన్ సెంటర్లు, స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు తెరిచి ఉంచరాదని,ప్రతిరోజు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..అదేవిధంగా, రాత్రి 11 గంటల తర్వాత ఎటువంటి అత్యవసర కారణం లేకుండా ప్రజలు అనవసరంగా సంచరిం చరాద న్నారు. రాత్రి వేళల్లో సినిమాలకు వెళ్లిన వ్యక్తులు తిరుగు ప్రయాణంలో సినిమా టికెట్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాల న్నారు.ధాబాల వద్ద మద్యం విక్రయాలు, సేవించడం, మాదక ద్రవ్యాల వినియోగం, అనవసర గుంపులు చేరడం, శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి కార్యకలాపాలను కఠినంగా నిషేధించడమైనదన్నారు.ధాబాల యజమానులు తమ ప్రాంగణంలో ఇలాంటి అక్రమ చర్యలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అదేవిధం గా,సీసీ కెమెరాలు ఏర్పాటు ,సిబ్బంది వివరాలను నమోదు చేయాలన్నారు.అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని , ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ వివేకానంద హెచ్చరించారు

# హామీలు ఎక్కడ? బాపట్లలో యువజన విభాగం తీవ్ర విమర్శలు



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన సూచనలతో బాపట్ల జిల్లా వైసీపీ కేంద్ర కార్యాలయంలో యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ని కిట్టు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ, యువగలం కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ భృతి అందిస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలు గడిచినా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. యువతను మోసం చేసిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. యువత భవిష్యత్తుతో ఆడుకోవడం తగదని, సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేరుగ చంద నాగ్, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు నక్క వీరారెడ్డి, యువజన విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దొంతిబోయిన జై భారత్ రెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ నీలం వీరేంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి జెల్లీ జోషి కాంత్, రాష్ట్ర సెక్రెటరీ శీలం చంటి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు దొంతిపోయిన ఏడుకొండలు రెడ్డి, రేపల్లె నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు ఎరిపల్లి కోదండ, జిల్లా సెక్రటరీ వడ్డీముక్కల రవితేజ, బాపట్ల మండలం యువజన విభాగం అధ్యక్షుడు ఐల ఏసుబాబు, ఉపాధ్యక్షుడు షేక్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి

**కనపడని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు**

**అమలు జరిగిని మద్దతు ధరలు**

**రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్**

**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 23 (జ.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ):** ఆళ్లగడ్డ: మొక్కజొన్న రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ విమర్శించారు. ఆళ్లగడ్డ పట్టణంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి .రమేష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగక, తక్కువ ధరకు అమ్ముకొని మధ్య దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రుద్రవరం, ఆళ్లగడ్డ మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులతో కలిసి మాట్లాడినామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించడం తప్ప, ఆచరణలో మన రాష్ట్రంలో మద్దతు ధర చట్టాన్ని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు కూడా విఫలం అయ్యాయన్నారు. . పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే జోక్యం చేసుకొని రైతుల వద్ద మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేసిందన్నారు. మన రాష్ట్రంలో కేవలం 1600 రూపాయలకు మాత్రమే మధ్య దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. గడిచిన ఖరీఫ్ సీజన్ నుంచి



కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రచార ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క చోట కొనుగోలు కేంద్రం పెట్టలేదన్నారు. ఓట్ల అవసరాల కోసం రైతుల గురించి గొప్పగా చెప్పుకోవడం తప్ప ఆచరణలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, మధ్య దళారులు ఇష్టం వచ్చినట్టు రైతులను దోచుకోవడానికి ప్రభుత్వాలు అవకాశం కలిపిస్తున్నాయన్నారు. ఒక ఎకరాకు 40వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి ఖరీఫ్ సీజన్లో ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతే, ప్రస్తుతం రబీలో దిగుబడిలో ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు పెరిగిన కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా కేవలం 1600 కు మాత్రమే అమ్ముకొని నష్టపోతున్నారు. ఇష్టానుసారం విత్తనాలు, ఎరువులు పురుగు మందుల ధరలు పెంచే ప్రభుత్వాలు, సకాలంలో కొనుగోలు ఎందుకు పెట్టడం లేదో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వాలే మధ్య దళారులతో కుమ్మక్కయి రైతుని దోచుకునుటకు అవకాశం కల్పిస్తుందని అనుమానాలు కలుగుచున్నాయి అని అన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధు లు ముఖ్య మంత్రి తో మాట్లాడి ఎందుకు కొనుగోలు కేంద్రాలు పెట్టించడం లేదో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి వెంటనే జిల్లాలో అన్ని మండలాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరలు అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మన దేశంలోనే మద్దతు ధరలు లేక నష్టపోతుంటే గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా మోడీ అమెరికాతో ఒప్పందాలు చేసుకుని మొక్కజొన్నలు, పత్తి, సోయాబీన్, పండ్లు, పాలు మొదలగు ఉత్పత్తులు దిగుమతి చేసుకొని దేశ రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. కావున రైతులందరూ మన దేశానికి నష్టం కలిగించే ఒప్పందాలను రద్దు చేయాలని ,అందుకు రైతులందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, రైతు సంఘం నాయకులు జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు..

# సీఎం సహాయ నిధి పేదలకువరం

**జనసేన పార్టీ ఆళ్లగడ్డ ఇన్ చార్జ్ ఇరిగెల రాంపుల్లారెడ్డి**




**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 23 జ.మదుసుదన్ రెడ్డి :** ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆళ్లగడ్డ మండలం, ఎస్. లింగందిన్నె గ్రామానికి చెందిన ఇరిగెల కుటుంబ వీరాభిమాని దూదేకుల దస్తగిరి భాష కుమారుడు దూదేకుల సుభాన్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురయ్యారు. ఆపరేషన్ నిమిత్తం భారీగా ఖర్చవుతుండటంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో ఉన్న తరుణంలో, ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఇరిగెల సోదరులు, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి శబరి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) కోసం దరఖాస్తు చేయించారు.ఎంపీ శబరి ప్రత్యేక చొరవ తీసుకుని, బాధితుడి ఆర్థిక పరిస్థితిని వివరించడంతో ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైంది. తద్వారా సుభాన్ ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కలిగింది. తమ కష్టకాలంలో అండగా నిలిచి, వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందించిన ఎంపీ శబరి కి మరియు ఇరిగెల సోదరులకు దూదేకుల దస్తగిరి భాష కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి):** బాపట్ల పట్టణంలోని త్రవ్వకాలువ వద్ద అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల నియోజకవర్గ శా సనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ మంత్రి శ్రీ సిద్ధా రాఘవరావు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భాషా రాష్ట్రాల ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయిందని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం ప్రజాసేవకు మార్గదర్శకమని, యువత ఆయన ఆత్మస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే సమాజ అభ్యున్నతికి, ఐక్యతకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. విగ్రహ ఆవిష్కరణతో ప్రాంత ప్రజల్లో దేశభక్తి, సేవాభావం మరింత పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం నాయకులు, ప్రజలు కలిసి విగ్రహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# రైతే రాజు కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ఆది, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి**

**పెద్దముడియం (ప్రజా జ్యోతి న్యూస్) :** రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి



ప్రభుత్వం పనిచేస్తుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పెద్దపసువుల గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతు, నిజమైన రాజు కావాలన్నదే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని వారు పేర్కొన్నారు. పొలాల్లో కష్టపడి చెమట చిందించే ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చూడటమే "రైతన్న మీకోసం" కార్యక్రమం యొక్క అసలు ఉద్దేశమని వెల్లడించారు. సాగులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి, రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ మల్లికార్జున రావు , జిల్లా వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వర రావు , ప్రొద్దుటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వా. అనిత ,ాూజచీఖీ ఖూవీ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటమే భగత్ సింగ్ కు ఇచ్చే నిజమైన నివాళి



**( జీలుగుమిల్లి /ప్రజాజ్యోతి ):** ?జీలుగుమిల్లిలో ఘనంగా భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 95వ వర్ధంతిభారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారిని గడగడలాడించి, యువతకు ఆదర్శంగా నిలిచిన వీర విప్లవకారులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు వెలకట్టలేనివని సిఐటియు మండల కన్వీనర్ చిట్టిబొమ్మ కొండలరావు పేర్కొన్నారు. సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని భగత్ సింగ్ కాలనీలో సిపిఎం మండల కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ ముగ్గురు వీరుల 95వ వర్ధంతిని పురస్కరించుకుని 'మాదకద్రవ్యాల వ్యతిరేక దినం' నిర్వహించారు.

**నివాళులు:** తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం మండల కమిటీ సభ్యుడు చిట్టిబొమ్మ కొండలరావు, ఐద్వా మండల కార్యదర్శి నేలటూరి నిర్మల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**అధ్యక్షత:** ఈ కార్యక్రమానికి సిపిఎం శాఖ సభ్యురాలు బీర మణి, కె. చల రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ, నాటి యువత దేశ విముక్తి కోసం ప్రాణత్యాగం చేస్తే, నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవడం విచారకరమన్నారు. భగత్ సింగ్ ఆశయాలను సాధించడమే లక్ష్యంగా యువత, కార్మికులు, మహిళలు ఏకమై సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ఎస్.కె. జానీ, చంద్ర సీత, జెట్టి నందిని, కనపర్తి సునీత తదితర మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని ఈ సందర్భంగా నినదించారు.

# దేశవ్యాప్తంగా దేశ విముక్తి కోసం ఉరికంభం ఎక్కిన అమరవీరుల బలిదానం.

**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతిమార్చి 23 (మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ):** బలిదాన దినం



జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యరానిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యరానిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో ప్రజ్ఞ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి హేమలత రెడ్డి గారి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ఎం భాష ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి స్వాతంత్ర్య సమరయోధులైన షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు షహీద్ సుఖదేవ్ చిత్రపటానికి పూలమాల అర్పించి షహీద్ భగత్ సింగ్ అమర్ రహే షహీద్ సుఖదేవ్ అమర్ రహే షహీద్ రాజ్ గురు అమర్ రహే భారత్ మాతాకీ జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి పరిపాలన నుండి దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారి ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతిని సమర్పించుకుంటూ ఘనమైన నివాళి అర్పిస్తూ ఉంటే సందర్భం ఇది దేశ స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి బ్రిటిష్ వారిని సాయుధ పోరాటంతో విప్లవ మార్గంలో బ్రిటిష్ వారిని గడగడ లాంచినా గొప్ప ధైర్యశాలి గొప్ప దేశభక్తుడు ఢిల్లీలో కేంద్ర అసెంబ్లీలో బ్రిటిష్ వారిని ఎదిరించుటలో బాంబులు విసిరిన గొప్ప పోరాటయోధుడు భగత్ సింగ్ మార్చి 23వ తేదీ 1931 వ సంవత్సరం లాహోర్ జైల్లో ఊరికమ్మమెక్కి తన ప్రాణాలను బలిదానం చేసిన 23 సంవత్సరాల గొప్ప దేశభక్తుడు త్యాగశీలి వారి బలిదా యావత్ భారత దేశంలో యువకులలో ధైర్యం త్యాగం దేశభక్తి స్వాతంత్ర్య పోరాటపటిమా స్ఫూర్తిని రగిలించింది నేటి మన స్వేచ్ఛకు బలిదానమైన అమరవీరులను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తూ వారి దేశభక్తిని త్యాగనిరతిని విద్యార్థులు మార్గదర్శకంగా నిలబడి దేశాభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

# ఈనెల 25న వైభవంగా తూల గిరి శ్రీ సీతారాముల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**

**చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో ప్రతిష్ట మహోత్సవం**

**దర్శనానికి వచ్చిన భక్తులకు భారీ అన్నదానం**

**ఆలయ నిర్మాణంలో ఎమ్మెల్యే సహకారం మరువలేనిది**

**ఆలయ కమిటీ సభ్యులు**



**కాకినాడ జిల్లా మార్చి 23( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** ఈ నెల 25న ప్రత్తిపాడులో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీ సీతారాముల ప్రాణ ప్రతిష్ట మహోత్సవానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై తూలగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి క్షేత్రంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఈ నెల 20 నుండి కన్నుల పండుగగా జరుగుతున్నాయి.చిన్న జీయర్ స్వామి శిష్యుడు శ్రీ పరాశర రఘునాథ భట్టర్ స్వామి వారు మాట్లాడుతూ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పరిసర గ్రామాల ప్రజలు హాజరై రాములోరి ఆశీస్సులు పొందాలని కోరారు.అలాగే కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పరమహంస పరివ్రాజకులు త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి స్వీయ పర్యవేక్షణలో వేదమంత్రాల సాక్షిగా శ్రీ సీతారాముల విగ్రహాల ప్రతిష్ట,ధ్వజస్తంభ ప్రతిష్ట,ఉప ఆలయాల ప్రతిష్ట మహా వైభవంగా జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆలయ నిర్మాణానికి విశేష కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో పాటు పలువురు నాయకులు హాజరుకానున్నరని తెలిపారు.ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ఆలయ కమిటీ సభ్యులు అడిగిన వెంటనే సిసి రోడ్ నిర్మాణంతో పాటు తమ అనుచర గణంతో భారీ విరాళాలు ఇప్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అలాగే ఈ గుడి నిర్మాణానికి సహకరించిన ప్రతి భక్తుడికి రాములోరి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.రాములోరి భక్తులు ఉత్సాహంగా ఈ మహా యజ్ఞ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.మధ్యాహ్నం 11 గంటల నుండి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్న ప్రసాద ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంపీ పుట్టా మహేష్ పై అసత్య ప్రచారాలు నమ్మవద్దు - ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల నాయకులు ధ్వజం

**ఎంపీటీసీ నాల్లి శ్రీనివాస్ యాదవ్,**

**బాచిన రాజబాబు మాజీ జెడ్పిటిసి**

**లక్ష్మీనారాయణ బీసీ సెల్ కాన్సిస్టెన్సీ ఉపాధ్యక్షులు**

**మేకల శ్రీను మండల అధ్యక్షుడు**





**(జీలుగుమిల్లి/ ప్రజాజ్యోతి ):** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ పై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను పలువురు ముఖ్య నాయకులు తీవ్రంగా ఖండించారు. ఎంపీటీసీ నాల్లి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ బాచిన రాజబాబు, బీసీ సెల్ కాన్సిస్టెన్సీ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు ఎంపీకి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

**రాజకీయ కుట్రలను తిప్పికొడతాం**

ఈ సందర్భంగా నాల్లి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఎంపీ పుట్టా మహేష్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయన ప్రజాదరణను చూసి ఓర్వలేకనే కొందరు కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ జెడ్పీటీసీ బాచిన రాజబాబు మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సరికాదని, ఇలాంటి చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.
లక్ష్మీనారాయణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతున్న ఎంపీకి మేమంతా అండగా ఉంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో
మరిది పండు నాయకులు
మేకల శ్రీను మండల అధ్యక్షులు
పేరం జగన్ మండల ఉపాధ్యక్షులు
రావుల రాజు యాదవ సంఘం నేత
పానుగంటి శ్రీను, పేరం శ్రీను, అన్నవరపు దుర్గారావు
పగిడిపల్లి సత్యనారాయణ, అన్నవరపు మల్లు
పేరం కొండయ్య, బుడుపుటి చిరంజీవి.
అన్ని కుల సంఘాల నాయకులు ఏకతాటిపై నిలబడి ఎంపీ పుట్టా మహేష్‌కు సంఘీభావం ప్రకటించారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయానికి (100) గ్రాముల వెండి శివలింగాన్ని విరాళ రూపంలో అందజేసిన మాచిపల్లి, ప్రసాదప్ప కుటుంబ సభ్యులు..



**కంబదూరు మార్చి 23: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రం నందు ఉన్న శ్రీ కమల మల్లేశ్వర స్వామి ఆలయానికి 100 గ్రాముల సామర్థ్యం కలిగిన వెండి తో తయారు చేయబడిన శివలింగాన్ని విరాళ రూపంలో , కంబదూరు మండల కేంద్రానికి చెందిన మాచిపల్లి ప్రసాదప్ప కుటుంబ సభ్యులు సోమవారం శ్రీకమల మల్లేశ్వర స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ శివలింగం విలువ 29 వేల రూపాయలని వారు తెలిపారు.ఈ సందర్భంగా శివలింగం దాతకు ఆలయ కమిటీ సభ్యులు,భక్తాదులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గున్నఎమ్మెల్యే ఎంజీఆర్.






**తేది. 23/03/2026.ప్రజాజ్యోతి న్యూస్** :అనకాపల్లిలో జరిగిన ఏ యం యన్ యస్ ఇండియా ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ అనకాపల్లి జిల్లారాజయ్యపేట రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టంఆవిష్కృతమైంది.అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ మరియు నిప్పన్ స్టీల్ ఎ యం ఎన్ యస్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంలో ఏర్పాటు చేయనున్న అత్యాధునిక సమగ్ర ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన మహోత్సవం ఈరోజు అత్యంత వైభవంగా జరిగింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు తోపాటు కలిసి పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## బేతపూడి సీతారామ స్వామి ప్రతిష్ట మహోత్సవంలో - కోన



**బాపట్ల మార్చి 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా సోమవారం రెండో రోజు నిర్వహించిన గణపతి పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్ఆర్సిపి బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ నిర్మాణం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని కోన రఘుపతి తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామస్తులు, యువకులు, మహిళలు సమష్టిగా పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయడం విశేషం. ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న పూజలు, హోమాలు, అన్నదానం కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రాబోయే రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## గోకవరం గ్రామదేవత గుబ్బాలమ్మను దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్





**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) మార్చి 23 ::**గోకవరం గ్రామదేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారిని సోమవారం జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శిం చుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ ఆచంట రాజు, ఆలయ కమిటీ సభ్యులు, జన సైనికులు ఘన స్వాగతం పలికారు.అనంతరం తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ గోకవరం గ్రామదేవత గుబ్బా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. గ్రామాన్ని సంరక్షించి, కోరిన కోరికలు తీర్చే దేవతగా పేరొందిన గుబ్బాలమ్మ అమ్మవారి చల్లని ఆశీస్సులతో గ్రామమంతా పాడిపంటలతో, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రమేష్ ని సత్కరించి అమ్మవారి చిత్ర పటం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోకవరం మండల జనసైనికులు గాజంగం రామలింగేశ్వరరావు (నాని), దోసపాటి సుబ్బారావు,చల్లపల్లి ప్రసాద్, తేజ, నక్కా రామరాజు, మహిపాల పాండురాజు, ఆలయ కమిటీ సభ్యులు గంగ్రెడ్డి సన్యాసిరావు, పీతా శ్రీను,గంటా తేజ,కాయల మణికంఠ, పాలేం బాబీ, గోకేడ పండు తదితరులు పాల్గొన్నారు..

# దేశవ్యాప్తంగా దేశ విముక్తి కోసం ఉరికంభం ఎక్కిన అమరవీరుల బలిదానం.







**ఆళ్లగడ్డ ప్రతినిధి ప్రజా జ్యోతి మార్చి 23 (మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ) :** బలిదాన దినం జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని ప్రజ్ఞ హైస్కూల్లో ప్రజ్ఞ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి హేమలత రెడ్డి గారి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ఎం భాష ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందం తో కలిసి స్వాతంత్ర్య సమరయోధులైన షహీద్ భగత్ సింగ్ రాజ్ గురు షహీద్ సుఖదేవ్ చిత్రపటానికి పూలమాల అర్పించి షహీద్ భగత్ సింగ్ అమర్ రహే షహీద్ సుఖదేవ్ అమర్ రహే షహీద్ రాజ్ గురు అమర్ రహే భారత్ మాతాకీ జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి పరిపాలన నుండి దేశ విముక్తి కోసం బ్రిటిష్ వారి ఉరికంభం ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ వర్ధంతిని సమర్పించుకుంటూ ఘనమైన నివాళి అర్పిస్తూ ఉంటే సందర్భం ఇది దేశ స్వాతంత్ర పోరాటంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ విప్లవం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించి బ్రిటిష్ వారిని సాయుధ పోరాటంతో విప్లవ మార్గంలో బ్రిటిష్ వారిని గడగడలాంచినా గొప్ప ధైర్యశాలి గొప్ప దేశభక్తుడు ఢిల్లీలో కేంద్ర అసెంబ్లీలో బ్రిటిష్ వారిని ఎదిరించుటలో బాంబులు విసిరిన గొప్ప పోరాటయోధుడు భగత్ సింగ్ మార్చి 23వ తేదీ 1931 వ సంవత్సరం లాహోర్ జైల్లో ఊరికమ్మమెక్కి తన ప్రాణాలను బలిదానం చేసిన 23 సంవత్సరాల గొప్ప దేశభక్తుడు త్యాగశీలి వారి బలిదా యావత్ భారత దేశంలో యువకులలో ధైర్యం త్యాగం దేశభక్తి స్వాతంత్ర్య పోరాటపటిమా స్ఫూర్తిని రగిలించింది నేటి మన స్వేచ్ఛకు బలిదానమైన అమరవీరులను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తూ వారి దేశభక్తిని త్యాగనిరతిని విద్యార్థులు మార్గదర్శకంగా నిలబడి దేశాభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 23 :** మండలంలో ఏఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విప్లవకారుడు భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య మాట్లాడుతూ,భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని,యువతలో దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు.దేశ స్వాతంత్ర్య సాధన కోసం బ్రిటిష్ వారితో భగత్ సింగ్,సుఖ్దేవ్,రాజ్ గురులు అనేక పోరాటాలు చేశారని,పిన్న వయసులోనే వారిని బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సారంగి.శౌర్య,ప్రేమ కుమార్, నాగవంశీ,సాయికిరణ్,రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులు



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (ప్రజా జ్యోతి)** : భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చిన్నతనం నుంచే జాతీయ భావాలను పెంపొందించుకొని దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడుతూ దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ దేవ్ లు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి భక్తులకు మజ్జిగ పంపిణీ రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన








**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి )** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం కాలినడకన భద్రాచలం వెళ్తున్న భక్తుల సౌకర్యార్థం ఈరోజు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ( సీఐ ) మరియు సబ్ ఇన్స్పెక్టర్ ( ఎస్సై ) స్వయంగా పాల్గొని భక్తులకు మజ్జిగ అందజేశారు.

**రోడ్డు భద్రతపై అవగాహన**

?కేవలం సేవా కార్యక్రమాలకే పరిమితం కాకుండా, ఈ సందర్భంగా పోలీసులు భక్తులకు రోడ్డు భద్రత నియమాలపై కీలక అవగాహన కల్పించారు. రహదారిపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**ట్రాఫిక్ నియమాలు:** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

**పాదచారుల జాగ్రత్త:** రోడ్డుపై నడిచేటప్పుడు ఎడమ వైపునే నడవాలని, వాహనాల రాకపోకలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రమాదాల నివారణ:** మితిమీరిన వేగం, అజాగ్రత్త వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా సాగాలని పిలుపునిచ్చారు.

"భక్తుల సౌకర్యం చూడటంతో పాటు, వారి ప్రాణ రక్షణ కూడా మాకు ముఖ్యం. అందుకే ఈ మజ్జిగ పంపిణీతో పాటు రోడ్డు భద్రతపై వారికి అవగాహన కల్పిస్తున్నాము." స్థానిక పోలీసులు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితో పాటు స్వచ్ఛంద సేవకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసుల చొరవను భక్తులు అభినందించారు.

# సహచరులతో కలిసి భర్త హత్య -- భార్య దుర్మార్గం వెలుగు

**గుంటూరు మార్చి 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ప్రతిపాడు మండలం ఏనమదల గ్రామ పరిధిలోని కాటూరి మెడికల్ కాలేజ్ సమీప చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభించిన ఘటనను పోలీసులు త్వరితగతిన ఛేదించారు. ఈ కేసులో భార్యతో పాటు మరో ముగ్గురు కలిసి భర్తను హత్య చేసినట్టు దర్యాప్తులో బయటపడింది.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించిన వివరాల ప్రకారం... చెరువు వద్ద రక్తంతో తడిసిన గోతం కనిపించడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో మృతుడు తన్నీరు వెంకటేశ్వర్లు (30)గా గుర్తించారు. వెంకటేశ్వర్లు తన భార్య ఉప్పుతల లక్ష్మిపై అనుమానంతో తరచూ మద్యం సేవించి వేధిస్తున్నాడని, ఈ నేపథ్యంలో లక్ష్మి తనకు పరిచయమైన ముగ్గురితో కలిసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని ఇంటి వద్ద స్తంభానికి కట్టేసి కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.తర్వాత శవాన్ని దాచేందుకు ప్రయత్నించిన నిందితులు, మొదట ఇంట్లో పూడ్చిపెట్టాలని యత్నించినప్పటికీ సాధ్యం కాకపోవడంతో, గోతంలో కట్టి రాయిని కట్టేసి చెరువులో




పడేసినట్టు విచారణలో వెల్లడైంది.సమాచారం అందుకున్న పోలీసులు నిందితులు పారిపోతుండగా చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఉప్పుతల లక్ష్మి, సిద్ధి సురేష్, సిద్ధి అంకమ్మ, ఓంకార్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగింది. పోలీసులు కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బాహుబలి, ఆర్ఆర్ఆర్ రికార్డ్స్ బ్రేక్..



ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర 'ధురంధర్ 2' సినిమా సంచలనాలు సృష్టిస్తోంది. బీభత్సమైన అంచనాలతో బరిలోకి దిగిన ఈ మూవీ ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోని బీ,సీ సెంటర్లలోనూ హవా చూపిస్తుండటం ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరుస్తోంది. మొదటి రోజు నుంచి వందల కోట్ల వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం ఇప్పుడు తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి ఊహించని రికార్డులు సొంతం చేసుకుంది. ఇంతకీ నాలుగు రోజుల కలెక్షన్స్ ఎన్ని కోట్లు వచ్చాయంటే? తొలి వీకెండ్ పూర్తయ్యేసరికి 'ధురంధర్ 2' చిత్రానికి రూ.750 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఆదివారం ఒక్కరోజే కేవలం మన దేశంలోనే రూ.115 కోట్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదో రికార్డ్. ఇప్పటివరకు వీకెండ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'పుష్ప 2' రూ.762 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా.. దీని తర్వాతి స్థానంలోకి 'ధురంధర్ 2' వెళ్లింది. ఈ క్రమంలోనే బాహుబలి 2 (రూ.591 కోట్లు), ఆర్ఆర్ఆర్ (రూ.470 కోట్లు), కల్కి 2898 ఏడీ (రూ.500 కోట్లు) తదితర రికార్డులు బ్రేక్ చేసింది. మరోవైపు బాలీవుడ్‌లోనూ ఇప్పటివరకు షారుఖ్ ఖాన్ 'పఠాన్' పేరిట రూ.287 కోట్ల కలెక్షన్స్ రికార్డ్ ఉంది. దీన్ని 'ధురంధర్ 2' అధిగమించడంతో పాటు సరికొత్త ఘనత సాధించింది. చూస్తుంటే ఇప్పుడప్పుడే ఈ చిత్ర రచ్చ ఆగేలా లేదు. తొలి వారం పూర్తయ్యేసరికి రూ.1000 కోట్లు సాధించడం పక్కా అనిపిస్తుంది. అలానే రూ.2000 కోట్ల మార్క్‌ని కూడా త్వరలోనే అందుకునే అవకాశముందని విశ్లేషకులు మాట్లాడుకుంటున్నారు.



# ముంబై స్లమ్స్‌లో విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'..!

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.



# 'తెరచాప' ట్రైలర్ రిలీజ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్‌పై కైలాష్ దుర్గం నిర్మాతగా తీస్తున్న సినిమా 'తెరచాప'. జోయల్ జార్జ్ దర్శకత్వం వహించారు. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు హీరోహీరోయిన్లుగా నటించారు. రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ తదితరులు ఇతర పాత్రలు చేశారు. ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. విడుదల తేది దగ్గరవుతున్న సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. తెరచాప ట్రైలర్ చూస్తుంటే సముద్రతీరంలో జరిగే ఒక ఊరి కథలా అనిపిస్తుంది. ఊరంటే మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలుతో పాటు రాజకీయాలు, భేద భావాలు ఉండడమూ సహజమే. అలాంటి పరిస్థితుల మధ్య ఒక యువకుడు తన ఊరిలో ఉన్న పరిస్థితులపై ఎలా పోరాడాడు? అనేదే స్టోరీ.



# మైక్రో ఫైనాన్స్ మోసాలపై సింగర్ మంగ్లీ క్లారిటీ

**నా పేరుతో డబ్బులు వసూలు చేస్తే నమ్మొద్దు..**

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి ఎలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, "నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వారి ఫైనాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదు" అని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, వారి వ్యక్తిగత వ్యాపారాల గురించి తాము ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు. అలాగే, తన పేరును ఉపయోగించి మోసాలకు పాల్పడటం అన్యాయమని, ఇది తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ వీడియోలు, ఫైనాన్స్ వ్యవహారాలకు తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె మరోసారి క్లియర్ చేశారు. నా ప్రొఫెషనల్ ఈవెంట్స్ తప్ప నాకు ఎలాంటి వ్యాపారాలు లేవు. ఎవ్వరైనా నా పేరు చెప్పి డబ్బులు అడిగితే దయచేసి నమ్మకండి. అలాంటి మోసాలకు గురైన వారికి న్యాయం చేయాలని పోలీస్ శాఖను కోరుతున్నాను అని మంగ్లీ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటనతో, మంగ్లీ పేరును వాడుకొని జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన పెరిగే అవకాశం ఉంది. ఇకపై ఇలాంటి ఘటనలపై జాగ్రత్తగా ఉండాలని ఆమె అభిమానులకు సూచించారు.ఇక ఇదిలా ఉంటే ఇటీవల మంగ్లీ పాన్–ఇండియా చిత్రం ఖళ: ది డెవిల్ సినిమా కోసం ఒక పాట పాడింది. 'సర్కే చునర్ తేరి సర్కే' పాటలో డబుల్ మీనింగ్ లిరిక్స్ ఉన్నాయనే ఆరోపణలతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.ఈ క్రమంలో మంగ్లీ సోషల్ మీడియాలో స్పందిస్తూ... 'ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ ఈ పాటను తొలగించాం. అనుకోకుండా జరిగిన పొరపాటుకు హృదయపూర్వక క్షమాపణలు' అని తెలిపారు.వీశీజఅవం

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,